***MR. SPEAKER:*** Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Telangana Appropriation (No.1) Bill, 2017."

"That leave be granted to introduce the Telangana Appropriation (No.2) Bill, 2017."

(PAUSE)

The Motion was adopted and the Bills were introduced.

***SRI EATALA RAJENDER (MINISTER FOR FINANCE):*** Sir, I beg to move:

"That the Telangana Appropriation (No.1) Bill, 2017 be taken into consideration."

"That the Telangana Appropriation (No.2) Bill, 2017 be taken into consideration."

***MR. SPEAKER:*** Motion moved.

Now, Discussion on the Bills.

**శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్‌రెడ్డి (హుజూర్‌నగర్):-** అధ్యక్షా, అప్రాప్రియేషన్ బిల్లు,2017 మీద మాట్లాడటానికి అవకాశమిచ్చి నందుకు ముందుగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నూతన తెలంగాణ రాష్ట్రంలో వరుసగా నాలుగవ బడ్జెట్ ప్రవేశపెట్టిన గౌరవ ఆర్థిక మంత్రివర్యులు ఈటల రాజేందర్ గారికి, గౌరవ ముఖ్యమంత్రి గారికి నా అభినందనలు తెలియజేస్తున్నాను. Appropriation Bill has a special sanctity as a Constitutional validity as per Article 204 of the Indian Constitution. ఫస్ట్ ఏప్రిల్ తరువాత రాష్ట్ర ప్రభుత్వాలు ఏం ఖర్చు చేయడానికైనా శాసనసభలో అప్రాప్రియేషన్ బిల్లు పాస్ కావాలి. This gives Appropriation Bill a special place. The entire Budget exercise culminates with passage of Appropriation Bill, 2017. Most of what I am going to say today is basically summing up of what our Party had said in response to the Budget 2017-18.

ఈ బడ్జెట్‌కి సంబంధించిన అప్రాప్రియేషన్ బిల్లు విషయంలో కొన్ని ఆందోళనకరమైన విషయాలను మీద్వారా ఈ ప్రభుత్వం దృష్టికి తీసుకురాదల్చాను. అకౌంట్ల విషయంలో గత మూడు బడ్జెట్‌లు చూసినా ప్రస్తుత బడ్జెట్ చూసిన లేదంటే ఏ ఫైనాన్షియల్ ఇయర్ బడ్జెట్‌ను అనలైజ్ చేసినా ప్రతి సంవత్సరం రెవెన్యూ రిసీట్లు గానీ జిఎస్‌డిపి గ్రోత్‌ను ప్రభుత్వం కొంత బూస్ట్‌చేసి చూపెడుతున్నట్లుగా మా పార్టీ అభిప్రాయపడుతున్నది. ఈ విషయంలో నా ముందు మాట్లాడిన చాలామంది పెద్దలు కూడా వారి అనుమానాలను వ్యక్తం చేశారు. We feel that the Government is boosting the Budget Figures. ఒక అంకెల గారడీ. There is some window dressing of Figures in order to achieve some motives. ఈ అంకెల గారడీ రాష్ట్ర భవిష్యత్తుకు మంచిది కాదని మా అభిప్రాయం.

ఈ విషయంలో రెండు, మూడు విషయాలను మీద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నాను. కాగ్ అన్ని రాష్ట్రాల నెల మరియు వార్షిక రెవెన్యూ మరియు ఖర్చుకు సంబంధించిన లెక్కలను ఒక వెబ్‌సైట్ ద్వారా మెయింటెయిన్ చేయడం జరుగుతుంది. కాగ్ వెబ్‌సైట్ మేరకు 2015-16 అకౌంట్ల విషయంలో మార్చి మాసం పూర్తయిన తరువాత కూడా తెలంగాణ రాష్ట్రానికి ఉన్న రెవెన్యూ డెఫిసిట్ రూ.4,304 కోట్లుగా ఉన్నది. ఆ తరువాత ఆశ్చర్యకరంగా ఆర్థిక శాఖామంత్రిగారి ప్రసంగంలో రెవెన్యూ సర్‌ప్లస్ రూ.238 కోట్లుగా చూపించారు. బడ్జెట్ సందర్భంగా జరిగిన చర్చలో నేను ఆర్థికశాఖ మంత్రిగారిని ఈ విషయాన్ని అడిగాను. కానీ సంతృప్తికరమైన సమాధానం రాలేదని నేను భావిస్తున్నాను. ఈరోజే కాగ్ రిపోర్ట్ సభకు సమర్పించారు. నేను దానిని వివరంగా చూడలేదు గానీ - how the Revenue Deficit of over Rs.4,000.00 crores has turned into a Revenue Surplus of Rs.238.00 crores? It gives rise to several suspicions. అదే విధంగా ఈ రెవెన్యూ సర్‌ప్లస్ కేవలం పాయింట్ 5 పర్సెంట్ అదనంగా బారో చేసుకోవడానికి ఏమైనా ఫిగర్స్ విండో డ్రెస్సింగ్ జరిగాయా? అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం గ్యారంటీనిచ్చి రెవెన్యూ డెఫిసిట్ అయితే కష్టమౌతుందేమోనని రెవెన్యూ సర్‌ప్లస్ చూపించారని కొంతమంది ఫైనాన్షియల్ ఎక్స్‌పర్ట్స్‌కి అనుమానమున్నది.

అదే విధంగా కాంగ్రెస్ పార్టీ తరపు నుంచి మా సీరియస్ కన్సర్న్ ఏమిటంటే ఈ రాష్ట్ర ప్రభుత్వానికి అప్పులు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఈ రాష్ట్రం ఏర్పడేనాటికి అంటే తేది. 02.06.2014న ఈ రాష్ట్రం అప్పు రూ.69 వేల కోట్లు. ఈ ప్రభుత్వ మిచ్చిన డాక్యుమెంట్ల మేరకు మార్చి, 2013 టోటల్ బడ్జెట్ రూ.69 వేల కోట్ల నుంచి కేవలం నాలుగు సంవత్సరాలలో రూ.1,40,523 కోట్లకు చేరడమంటే ఇది రాష్ట్రానికి, రాష్ట్ర ప్రజలకు మంచిది కాదని నేను భావిస్తున్నాను. అంటే గత 56 సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రం అవుట్‌స్టాండింగ్ పబ్లిక్ డెబ్ట్ రూ.69వేల కోట్లు అయితే నేటి రాష్ట్ర ప్రభుత్వం కేవలం నాలుగు సంవత్సరాల కాలంలోనే మరో రూ.70వేల కోట్లు అప్పు చేయడం రాష్ట్రప్రజలకు శ్రేయస్కరం కాదని నేను భావిస్తున్నాను.

అదే విధంగా రాష్ట్రప్రభుత్వం పబ్లిక్ సెక్టార్ కార్పోరేషన్‌లకు గ్యారంటీ ఇచ్చి ఆ కార్పోరేషన్‌లు బయటి ఆర్థిక సంస్థల నుంచి రాష్ట్రం ఏర్పడినప్పుడు బారో చేసుకున్న అవుట్‌స్టాండింగ్ గ్యారంటీస్ రూ.16,787 కోట్లు. కేవలం మూడు సంవత్సరాలలో అంటే జనవరి, 1, 2017 నాటికే ఈ అవుట్‌స్టాండింగ్‌గ్యారంటీస్ రూ.31 వేల కోట్లకు చేరింది. అంటే కేవలం మూడు సంవత్సరాలలో అవుట్‌స్టాండింగ్ గ్యారంటీస్ రూ.16వేల కోట్ల నుంచి రూ.31వేల కోట్లకు చేరడం ఇది దేనికి సంకేతమని ప్రభుత్వాన్ని నేను ప్రశ్నిస్తున్నాను.

**10.10 ఉ.** ప్రభుత్వం పలు మార్లు జవాబు చెప్పిన సందర్భంలో కార్పొరేషన్స్‌కు రెవెన్యూ కలెక్షన్ ఏ మాత్రం లేదని, హామి ఇచ్చి కార్పొరేషన్స్‌కు తెచ్చిన అప్పులను కూడా రాష్ట్రప్రభుత్వమే ఏదో ఒక సమయంలో తీర్చాల్సి ఉన్నదని చెప్పినందున ఆ రూ.70,000 కోట్లకి మరో రూ.15,000 కోట్లను కలపవలసి ఉంది. దీంతో బాటుగా ఉదయ్ స్కీము ద్వారా భారత ప్రభుత్వంతో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం, డిస్కంలపై ఉన్న రూ.9000 కోట్లను, State Government has taken over.

శ్రీ కె. చంద్ర శేఖర్ రావు (ముఖ్యమంత్రి): అధ్యక్షా, గౌరవనీయులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు ప్రభుత్వ గ్యారంటీ ద్వారా కార్పోరేషన్లు అప్పులు తెస్తున్నాయని చెబుతున్న విషయంలో గతంలోనివి మరియు కొత్తగా ఇరిగేషన్ కోసం ఇచ్చిన గ్యారంటీలన్నింటిని కలుపుకుంటే నలభైవేల కోట్ల పైచిలుకు ఉన్నాయి. I am only trying to correct the figure.

శ్రీ కె. జానారెడ్డి (నాగార్జునసాగర్): అధ్యక్షా, ఆ సభ్యుడు గత మొత్తం సంవత్సరాల్లో పని చేసిన అన్ని ప్రభుత్వాలు కలిపి రూ. 16,000 నుంచి రూ. 18,000 కోట్లే ఔట్ స్టాండింగ్‌గా ఉండగా, గత రెండు సంవత్సరాల్లోనే గ్యారంటీల ద్వారా తీసుకున్న ఆ మొత్తం దాదాపుగా రూ. 31, 000 కోట్లకు పెరిగిందని చెప్పారు. ఈ ప్రభుత్వానిది, ఇతర కార్పొరేషన్లకు ఇచ్చింది కలిపి ఈ ప్రభుత్వం వచ్చే నాటికి రూ. 16,000 కోట్ల నుంచి రూ. 18,000 కోట్లే ఔట్‌స్టాండింగ్ ఉండగా, ఈరెండు సంవత్సరాల్లోనే ఆ మొత్తం దాదాపు రూ. 32,000 కోట్ల అప్పు అయితే, ఇంత వేగంగా అప్పులు పెరుగుతూ పోతే ఎలా అనేదే వారి ప్రశ్న.

శ్రీ కె. చంద్ర శేఖర్ రావు: అధ్యక్షా, అపోజిషన్ పార్టీలు అందుబాటులో ఉండే అఫీషియల్ బడ్జెట్‌పుస్తకాల్లోని సమాచారాన్ని వారు తీసుకుంటారు, అందులో జనవరి మాసం వరకు సంబంధించినవే ఉంటాయి, ఆ తరువాతవి ఫిగర్స్ ఫైనల్‌కావు కాబట్టి అందులో మొత్తం సమాచారం ఉండదు. I don't want to take his time. The only thing want I want to mention is అప్పులు తెచ్చే విధానంలో డైమెన్షన్ ఛేంజ్ ఉన్నదనే విషయాన్ని మీరు అర్థం చేసుకోలేదు, కానీ, మేము దానిని బాగా అర్థం చేసుకున్నాము. అప్పులు తీసుకోవడమే ఉండదని, రీపేమెంట్ కూడా ఉంటుందని మొన్ననే స్పష్టంగా చెప్పాను. ఇప్పుడు ప్రతిపాదించిన బడ్జెట్‌లో కూడా రూ.20,000 కోట్లను రీపేమెంట్ చేస్తున్నాము. మీరు 60 సంవత్సరాల కాల వ్యవధిలో చేసిన అప్పు రూ.15,000 కోట్లకు మించిన రీపేమెంట్‌ను ఈ ఒక్క ఆర్థిక సంవత్సరంలో చెల్లిస్తున్నాము. That is the Economy Capacity, Economy Buoyancy, Economy Wisdom of Government of Telanagana, ఉద్యమ సమయంలో మీరు, మేము ఏవిధంగా ఆర్థికంగా బాగుంటామని అనుకున్నామో ఆ ప్రకారంగా భగవంతుని దయ వల్ల మనం బాగున్నాము. ఎకనామిక్ బాయెన్సీ బాగుంది. Ours is a growing State, వరస్ట్ టు వరస్ట్ అనాలసిస్ చేసినా, at any cost 15 plus percent growth ఉంటుందని, గత మూడు సంవత్సరాల ట్రెండ్స్ చూసినట్లైతే ఇబ్బంది లేదని మీకు చెప్పిన ఎకనామిస్ట్‌లే నాకూ చెప్పారు. నాగార్జున సాగర్ కట్టినప్పుడు దాని ఒరిజనల్ ఎస్టిమేట్స్ రూ. 92 కోట్లు, అదే నాగార్జునసాగర్‌ని ఇప్పుడు కట్టాలంటే రూ. 92000 కోట్లు ఖర్చౌతుంది. ఆరోజు ఉన్న డబ్బు విలువకు మీరు చేసిన అప్పు, ఈ రోజు మేము చేసే అప్పుకు ఈరోజు ఉన్న మనీవాల్యుకి చాలా తేడా ఉంటుందని గుర్తిస్తే మంచిదనేది నా సలహా.

శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి: అధ్యక్షా, ఔట్‌స్టాండింగ్స్ రూ.31,000 కోట్లు కాదు రూ.43,000 కోట్లని ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం చెప్పిన రూ.70,000 కోట్ల నగదు అప్పులకు మరో రూ.25,000 కోట్లు కలిపితే ఇప్పటివరకు సుమారు రూ.95,000 కోట్ల అప్పులు అవడమనేది రాష్ట్రానికి మంచిది కాదని భావిస్తున్నాను. అదే విధంగా, ఈ మధ్య కాలంలో దానికి మరల ఉదయ్ స్కీము క్రింద డిస్కమ్‌ల అప్పు రూ.9000 కోట్లని కూడా రాష్ట్రప్రభుత్వం చేపట్టింది. కావున, వీటన్నింటిని కలుపుకొని మార్చి 2018, అనగా ఏ అప్రాప్రియేషన్ బిల్లు గురించి మాట్లాడుతున్నామో ఆ బడ్జెట్ చివరి వరకు క్యాష్‌మరియు కంటింజెంట్ లయబిలిటీస్ అన్నీ కలిపి రూ.లక్షకోట్లు దాటే ప్రమాదం ఉందని మనవి చేస్తున్నాను. అప్పు చేస్తే బెటర్ అనే అభిప్రాయం ముఖ్యమంత్రిగారికి ఉండవచ్చు, ఈ స్థాయిలో ఇంత ర్యాపిడ్‌గా అప్పులు చేసుకుంటూపోతే రాష్ట్రానికి మంచిది కాదనేది మా అభిప్రాయమని మనవి చేస్తున్నాను. అదే

విధంగా, ఎలక్ట్రిసిటి రెగ్యులేటరీ కమిషన్ ముందు మన డిస్కంలు వాళ్ల ఎస్టిమేట్స్‌ని ఈ మధ్య కాలంలో ఫైల్ చేశాయి, DISCOMS in their filing to ERC 2017-18 submitted that they will have at least 10 Billion Units of Excess Supply of Energy than the Demand. ఈ రోజు భారతదేశంలోని కొన్ని ప్రత్యేకపరిస్థితుల్లో, ముఖ్యంగా సౌత్ ఇండియాలో అన్ని రాష్ట్రాలు పవర్ సర్‌ప్లస్‌ని కలిగి ఉన్న ఈ సందర్భంలో డిస్కం వాళ్లు మా దగ్గర 10 బిలియన్ యూనిట్ల ఎక్సెస్ ఉందని ఫైల్ చేశారు. 10 Billion Units Excess Supply of Energy than the Demand, ఒకవేళ డిస్కంలు ఎలక్ట్రిసిటిని అమ్మలేకపోతే, వాళ్ల బ్యాక్ డౌన్ కావాల్సి వస్తే ఈ అడిషనల్ కాస్ట్ కూడా రాష్ట్రప్రభుత్వంపై పడుతుందని మనవి చేస్తున్నాను. పవర్ నేను గురించి సబ్‌సీక్వెంట్‌గా మాట్లాడటం జరుగుతుంది.

అదే విధంగా జిఎస్‌డిపి ఎస్టిమేట్స్. ఈ బడ్జెట్ మొదలైనప్పుడు మొదటి రోజే ఈ విషయమై నేను మాట్లాడాల్సి ఉన్నప్పటికి మాట్లాడలేకపోయాను. రాష్ట్రప్రభుత్వం జిఎస్‌డిపి గ్రోత్ రేట్‌ని బూస్ట్ చేసి ఎక్కువ చూపిస్తుందని మా అభిప్రాయాన్ని తెలియజేస్తున్నాను. జిఎస్‌డిపి గ్రోత్ రేటుని మేము ఫైనల్ చేయమని, కేంద్ర ప్రభుత్వం ఫైనలైజ్ చేస్తుందని హరీష్ రావుగారు సమాధానం చెప్పారు. కేంద్ర ప్రభుత్వం, మినిస్ట్రీ ఆఫ్ స్టాటిస్టిక్స్ కేవలం ఈరాష్ట్ర ప్రభుత్వం పంపే అంకెల మీదనే ఫైనల్ చేస్తుందని మనవి చేస్తున్నాను. అంకెల్లో ఇంత హైక్ చేసి గ్రోత్ పెరిగిందనడం జస్టిఫై కాదని మనవి చేస్తున్నాను. ఏప్రిల్‌నుంచి డిసెంబర్ 2016వరకు, అనగా ఈ ఆర్థిక సంవత్సరంలో మన రాష్ట్రరెవెన్యూ గ్రోత్ ఏప్రిల్– డిసెంబర్ 2015తో పోలిస్తే 11 శాతం ఉంది. కేంద్ర ప్రభుత్వ రెవెన్యూ గ్రోత్‌రేటుని జిడిపితో పోల్చి చూస్తే ఇన్ డైరెక్ట్ ట్యాక్స్ గ్రోత్ రేటు 24 శాతం వచ్చినా, వాళ్లు జిడిపి గ్రోత్ రేటుని ఈ ఆర్థికసంవత్సరంలో 7.1గానే చూపించారు. ఏప్రిల్‌నుంచి డిసెంబర్ వరకు మనకు 11 శాతం రెవెన్యూ గ్రోత్ ఉండగా, 10.1 శాతం జిడిపి గ్రోత్‌రేటును ఏవిధంగా చూపుతున్నారనేది అనుమానాలకు దారి తీస్తుంది. అదేవిధంగా జిఎస్‌డిపి గ్రోత్ రేటు అధికంగా చూపించి రెవెన్యూ డెఫిసిట్ ఫిగర్స్‌ని సప్రెస్ చేసి, we feel the Government is trying to increase their Borrowing Limit.

**10.20 ఉ.** ఈ బడ్జెట్ డాక్యుమెంట్స్‌లో 2017-18 సంవత్సరం రెవెన్యూ రిసీట్లను రూ.1,13,000కోట్లుగా చూపించారు. ఆర్థికమంత్రి గారు ప్రవేశ పెట్టిన 2016-17 సంవత్సర డాక్యుమెంట్లలో రూ.87వేల కోట్లుగా రివైజ్డ్ ఎస్టిమేట్స్ చూపించారు. అంటే 2016-17 సంవత్సరం నుండి 2017-18 సంవత్సరానికి దగ్గర దగ్గర 30శాతం ఎక్కువగా చూపించారు. ఏప్రెల్ నుండి డిసెంబర్ వరకు రెవెన్యూ రేటును పోయిన సంవత్సరంతో పోలిస్తే 11శాతం మాత్రమే పెరిగితే ఏ విధంగా మీరు 2016-17 మరియు 2017-18 సంవత్సరాలకు 30శాతం పెరిగిందని చెప్తున్నారు? మీరు వేసిన అంచనాల్లో 17 నుండి 20 కోట్ల రూపాయల రెవెన్యూ అంచనాలు వేస్తున్నారని మనవి చేస్తున్నాను. సభలో గౌరవ ముఖ్యమంత్రి గారు డిసెంబర్‌లో విడతల వారీగా చేస్తున్న ఋణ మాఫీ వల్ల బ్యాంకులు పెద్ద ఎత్తున వడ్డీని వేసుకుని మీరు ఇచ్చే ఇన్‌స్టాల్‌మెంట్స్ ఎక్కువ శాతం వడ్డీకి అడ్జస్ట్ చేస్తూ చాలా కొద్ది మొత్తం మాత్రమే రైతులకు చేరుతుంది. ఋణ మాఫీ వల్ల బ్యాంకులు ఛార్జ్ చేస్తున్న వడ్డీని ప్రభుత్వమే పూర్తిగా భరిస్తుందని ముఖ్యమంత్రి గారు ఇదే సభలో డిసెంబర్ 22వ తేదీన చెప్పారు. ముఖ్యమంత్రి గారు శాసన సభలో హామీ ఇచ్చి మూడు నెలలు దాటినా ఇప్పటి వరకూ వడ్డీల భారం రైతుల మీద పడకుండా ప్రభుత్వమే భరిస్తుందని ఎటువంటి జీ.ఓ. గానీ, బ్యాంకులకు ఆదేశాలు ఇవ్వడం గానీ, ఏదైనా మొత్తం ఇవ్వడం గానీ జరగలేదని మనవి చేస్తున్నాను. అదే డిసెంబర్ చర్చలో కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చిన ఇన్‌పుట్ సబ్సిడీ విషయంలో ఏప్రిల్ 2016 సంవత్సరంలో నష్టపోయిన రైతులకు రూ.750కోట్లు వస్తే దానిని పూర్తిగా రైతులకు ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వమే వినియోగించుకుంది. అది సరైనది కాదని మేము పాయింట్‌ఔట్‌చేస్తే, నష్టపోయిన రైతుల గురించి కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చిన ఇన్‌పుట్ సబ్సిడీని ఒకట్రెండు రోజుల్లో విడుదల చేయడం జరుగుతుందని ముఖ్యమంత్రి గారు చెప్పడం జరిగింది. కానీ, నిన్న మొన్నటి వరకు ఉన్న 30శాతానికి ఇప్పుడు మరో 30శాతం సబ్సిడీని కలిపి ఇచ్చారు. కానీ, పంట నష్టపోయిన రైతులకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఇన్‌పుట్ సబ్సిడీని ముఖ్యమంత్రి గారు శాసన సభలో హామీ ఇచ్చిన విధంగా ఈరోజు వరకూ పూర్తి కాలేదన్న విషయం తమరి ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

జూన్ 2, 2014 సంవత్సరంలో తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు అయ్యింది. 2013-14 సంవత్సరంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి 107లక్షల టన్నులు ఉంటే, 2014-15 సంవత్సరంలో ఆహారధాన్యాల ఉత్పత్తి సుమారు 30శాతం పడిపోయి 72లక్షల టన్నులకు చేరింది. ఆ తరువాత సంవత్సరం 2015-16లో మరో 25శాతం పడిపోయి 51లక్షల టన్నులకు చేరుకుంది. ఈ సంవత్సర అడ్వాన్స్ ఎస్టిమేట్స్ గత సంవత్సరంతో పోలిస్తే, ఆహార ధాన్యాల ఉత్పత్తి కొంత పెరిగిందని ఆర్థిక మంత్రి గారు తెలియజేశారు. కానీ, ఒక్కటే మనం గుర్తు

పెట్టుకోవాలి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ సంవత్సరంలో 107 లక్షల టన్నులు ఉన్న ఆహార ధాన్యాల ఉత్పత్తి, ఎన్‌హాన్స్‌డ్ గ్రోత్ తరువాత 25శాతానికి తక్కువ ఉందన్న విషయం నేను మనవి చేస్తున్నాను. ఎమ్.ఎస్.పి. అండ్ ప్రొక్యూర్‌మెంట్ గురించి 2014 సంవత్సర ఎన్నికల్లో ఈ దేశంలో రైతుల పరిస్థితి బాగాలేదని, వ్యవసాయ ఉత్పత్తులకు మినిమమ్ సపోర్ట్ ప్రైస్ లేదని, ప్రొక్యూర్‌మెంట్ సరిగా జరగడం లేదని, ఎమ్.ఎస్. స్వామినాథన్ కమిటీ రిపోర్టును ఇంప్లిమెంట్ చేస్తాము. ఆ రిపోర్టు ప్రకారం ప్రతి పంటకు ఎంతైతే కాస్ట్ ఆఫ్ ప్రొడక్షన్ ఉంటుందో దానికి 50శాతం ఆడ్ చేస్తామని నరేంద్ర మోదీ గారు 2014 సంవత్సర ఎన్నికల్లో విస్తృతంగా ప్రచారం చేయడం జరిగింది. దురదృష్టవశాత్తు నేటి కేంద్ర ప్రభుత్వం నాటి ఎన్నికల హామీని పూర్తిగా విస్మరించింది. ఈ మధ్య కాలంలో మద్దతు ధర విషయంలో మన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రులు ఫిబ్రవరి 17వ తేదీన కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిని కలిసి ప్రస్తుత మద్దతు ధర రైతుకు గిట్టుబాటు కావడం లేదు, మద్దతు ధర పెరగాలని సిఫారసు చేశారు. వారు చేసిన సిఫారసులను కొన్నింటిని నేను చదివి వినిపిస్తాను.

| | కేంద్రం ఇస్తున్న మినిమమ్ ప్రైస్ అంకెలు | మద్దతు ధరపై తెలంగాణ రాష్ట్రం సిఫారసు చేసిన |
|---|---|---|
| | రూ | రూ. |
| సాధారణ రకం వరి | 1,470/- | 3,079/- |
| ఎ-గ్రేడ్ వరి | 1,510/- | 3,941/- |
| జొన్న | 1,625/- | 3,400/- |
| మొక్కజొన్న | 1,365/- | 2,745/- |
| కంది | 5,050/- | 9,758/- |

ఇదే విధంగా అన్ని పంటలకు రాష్ట్రప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి రికమెండ్ చేసింది. రాష్ట్ర ప్రభుత్వాన్ని మేము అడుగుతున్న ప్రశ్న ఏమిటంటే, రైతులకు గిట్టుబాటు కావాలంటే ఈ స్థాయిలో మద్దతు ధర కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. కానీ, కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఎమ్.ఎస్.పి.తో సహా ఈ రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోవడానికి ఎమ్.ఎస్.పి.కి అదనంగా ఎందుకు బోనస్ ఇవ్వడం లేదు అని అడుగుతున్నాను. కేంద్రం ఇస్తున్న ఎమ్.ఎస్.పి.తో పాటు దేశంలో చాలా రాష్ట్రాలు కూడా బోనస్ ఇస్తున్నాయి. నేను రెండు మూడు రోజుల క్రితం కర్ణాటక అగ్రికల్చర్ మినిష్టర్‌తో మాట్లాడాను. కర్ణాటకలో కేంద్రం ఇస్తున్న ఎమ్.ఎస్.పి.తో సహా అదనంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ పంటలన్నింటికీ బోనస్ ఇస్తున్నామని వాళ్లు చెప్పారు. ఒక క్వింటాల్ వరికి రూ.100/- చొప్పున, కందులకు కేంద్ర ప్రభుత్వం 5,050 రూపాయల ఎమ్.ఎస్.పి. ఇస్తే కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం క్వింటాల్‌కి మరో 450 రూపాయలు రాష్ట్రప్రభుత్వ బోనస్‌గా ఇస్తున్న విషయం తమరికి మనవి చేస్తున్నాను.

**10.30 ఉ.**

ఈ రోజు కర్నాటకలో రైతులకు కందులకు క్వింటాల్‌కి లభిస్తున్న ధర రూ.5500, కర్ణాటకలో ఈ వ్యవసాయపు సీజన్‌లో Karnataka procurement is nearly 20.00 lakh quintals so far and it still increases by the end of Season. మన రాష్ట్రంలో ఎఫ్‌సిఐ, మార్క్‌ఫెడ్, హాకా ఏ విధంగా కందులను ప్రొక్యూర్‌మెంట్ చేస్తున్నాయనే విషయాన్ని వ్యవసాయ శాఖ మంత్రి గారు గమనిస్తుండవచ్చు.

అదే విధంగా జొన్నలకి కేంద్రం ప్రకటించిన ఎమ్.ఎస్.పికి అదనంగా, రాష్ట్ర ప్రభుత్వం క్వింటాల్‌కి రూ.400 బోనస్ ఇస్తున్న విషయాన్ని మీకు మనవి చేస్తున్నాను. కర్ణాటక ప్రభుత్వం మన ప్రక్క రాష్ట్రం అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు, ఎంతో కొంత రాష్ట్రప్రభుత్వం నుంచి బోనస్ ఇస్తున్నప్పుడు, ఈ రోజు తెలంగాణలోని రైతాంగం పరిస్థితి ఇంత దయనీయంగా ఉన్నప్పుడు, వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర సరిగా లభించని సమయంలో, రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చి బోనస్‌ని ఎందుకు ప్రకటించడం లేదని మీ ద్వారా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను.

ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో మిర్చి ధర పెద్దఎత్తున, పడిపోయినందున చాలా చోట్ల రైతులు సంక్షోభంలోకి నెట్టబడ్డారు. ఈ రోజు తెలంగాణలో మిర్చి, పసుపు, సోయ, మొక్కజొన్న, వరి, కందులు, జొన్నలకు మద్దతు ధరకానీ, ప్రొక్యూర్‌మెంట్‌కానీ సీరియస్ సమస్య అయింది. రాష్ట్రప్రభుత్వం ఈ విషయాన్ని నిర్లక్ష్యం చేయడం సరైనది కాదని మనవి చేస్తున్నాను.

గౌరవ ఆర్థిక మంత్రి వర్యులకు ఈ విషయం గుర్తుంటుంది. మీరు ప్రభుత్వంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలో వ్యవసాయ ఉత్పత్తులు కొనుగోలు చేయడానికి, ధరల స్థిరీకరణ కోసమై రూ.400 కోట్లు కేటాయించినప్పటికీ, వాటిని పెద్దగా ఖర్చు పెట్టలేదు. ఆ తరువాత సంవత్సరం దానిని తగ్గించుకున్నారు. ఈ బడ్జెట్‌లో 2017-2018 బడ్జెట్‌లో తెలంగాణలోని రైతుల పరిస్థితి దయనీయంగా ఉండి, వ్యవసాయోత్పత్తులకు కనీస మద్దతు ధర రాక, వ్యవసాయోత్పత్తుల ప్రొక్యూర్‌మెంట్ సరిగా లేదు, కనుక మార్కెట్ ఇంటర్‌వెన్షన్ ఫండ్ ఎందుకు ఈ బడ్జెట్‌లో పొందుపరచలేదో అర్థం

కాని విషయం. బడ్జెట్‌ని రిఅప్రాప్రియేట్ చేసి మార్కెట్ ఇంటర్‌వెన్షన్ ఫండ్ క్రింద రూ.1000 కోట్లు కేటాయించాలని, కాంగ్రెస్ పార్టీ తరఫు నుంచి డిమాండ్ చేస్తున్నాము.

కర్ణాటక, ఇతర రాష్ట్రాల్లో ఇస్తున్న విధంగా వరికి రూ.200, జొన్నకి రూ.200, మొక్కజొన్నలకి రూ.200 కందులకు కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నట్లుగా క్వింటాకి రూ.450 బోనస్‌ని అదనంగా రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని కోరుతున్నాము. ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టం వాటిల్లితే ఎటువంటి స్పందన లేదు. సెప్టెంబర్, 2016లో అధిక వర్షాల వల్ల సుమారు పదిలక్షల ఎకరాల పంట నష్టం జరిగితే, అప్పుడు ఈ విషయాన్ని ఆర్థిక శాఖ మంత్రి మరియు ఇతరులు కేంద్రానికి రికమెండ్ చేయడానికి ఢిల్లీకి కూడా వెళ్లారు. కేంద్ర ప్రభుత్వం బృందాన్ని కూడా పంపించింది. కానీ, రాష్ట్రంలో నష్ట పోయిన రైతులకు, పంట నష్టాన్ని కనీసం ఎన్యుమరేట్ కూడా చేయని విషయాన్ని మీకు మనవి చేస్తున్నాను.

కేంద్ర ప్రభుత్వం అట్టహాసంగా ఫసల్ బీమాయోజన పథకాన్ని ప్రకటించినప్పటికీ, ఖరీఫ్ పంటలో లోన్లు తీసుకున్న రైతులు, ఆరు లక్షల మందే ప్రీమియం కట్టి ఈ పథకంలో చేరారు. లోన్ తీసుకోని రైతులు కేవలం 55000 మంది ఈ పథకంలో చేరారు. ఆ ఖరీఫ్‌లో తెలంగాణ రైతాంగం తీవ్రంగా నష్టపోయినప్పటికీ, ఒక్క రైతుకి కూడా క్లెయిమ్‌ను, ఇంతవరకు బీమా యోజన క్రింద యాక్సెప్ట్ కాని విషయాన్ని మీకు మనవి చేస్తున్నాను.

డ్రిప్ ఇరిగేషన్ విషయంలో ముఖ్యమంత్రిగారు, మంత్రి గారు పెద్ద ఎత్తున ఎస్సీలకు 100 శాతం సబ్సిడీ ఇస్తామని ప్రకటన చేశారు. వాస్తవాలను పరిశీలించినట్లైతే, ఈ రాష్ట్రంలో మైక్రో ఇరిగేషన్‌కి రూ.300 బడ్జెట్‌ని పెట్టినా కూడా 15-20 శాతం కూడా ఖర్చు కాలేదనే విషయం స్పష్టమౌతున్నది. మీరు ఎంత సబ్సిడి పెడితే, ఎంత మంది రైతులకి చేరుతుందనే విషయాన్ని అడుగుతున్నాను.

ఈ రాష్ట్రాన్ని సీడ్ బౌల్ ఆఫ్ ఇండియాగా చేస్తామని, ముఖ్యమంత్రి గారు, వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు చాలా సందర్భాల్లో చెప్పడం జరిగింది. భారతదేశంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే, తెలంగాణ రాష్ట్రం మొత్తం 65 శాతం విత్తనాల ప్రొడక్షన్ ఇక్కడే చేసింది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత పలుమార్లు సీడ్ బౌల్ విషయాన్ని ప్రకటించినప్పటికీ, ప్రాక్టికల్‌గా మాత్రం ఏమి ప్రొగ్రెస్ లేదని మనవి చేస్తున్నాను. విత్తనాల విషయంలో రైతులను సీడ్ కంపెనీల నుంచి ప్రొటెక్ట్ చేయకుంటే, అది డెవలప్ చేయడం కష్టం, గద్వాల్లో చాలా మంది రైతులు సీడ్ కంపెనీల వల్ల మోసపోయారు.

గత కాంగ్రెస్ ప్రభుత్వం చివరి దశలో ఉన్నప్పుడు, విత్తన రైతులను ప్రొటెక్ట్ చేయడానికి, ఒక డ్రాఫ్ట్‌ని తయారు చేసినప్పటికీ, ఆ తరువాత గవర్నర్ పరిపాలన వల్ల అది ఆగిపోయింది. మా సూచన ఏమంటే, రాష్ట్రాన్ని మీరు సీడ్ బౌల్ ఆఫ్ ఇండియాగా చేయదల్చుకుంటే, ఈ విత్తన చట్టాన్ని తొందరగా చట్టంగా చేసినట్లైతే, ఈ విత్తనాలు పండించే రైతులకు మేలు జరుగుతుందని మనవి చేస్తున్నాను.

Agriculture Allied Activities విషయంలో మొన్న గౌరవ ముఖ్యమంత్రి గారు తెలంగాణలోని పౌల్ట్రీ విషయాల గురించి చెప్పారు. తెలంగాణలో పౌల్ట్రీలో రూ. 20 వేల కోట్ల టర్నోవర్ ఉండి భారతదేశంలోనే నెం.1గా ఉంది. సుమారు 5 లక్షల మందికి, పౌల్ట్రీ రంగంలో ఉపాధి దొరుకుతుంది. ఈ మధ్య కాలంలో మొక్కజొన్న, సోయ ధర పెరగడం వల్ల ఫీడ్ కాస్ట్ పెరిగి, గుడ్డు ఉత్పత్తి ధర రూ.2 నుంచి రూ.3.75పైకి పెరిగింది. అదే విధంగా చికెన్, మీట్ ధర రూ.35 నుంచి రూ.75కి పెరిగింది. ఇది పౌల్ట్రీఫార్మర్స్ కన్స్యూమర్స్‌కి పాస్ ఆన్ చేయలేకపోయారు. ఈ రోజు గౌరవ ఆర్థిక మంత్రిగారికి తెలుసు, తెలంగాణ రాష్ట్రంలో పౌల్ట్రీ సెక్టార్ తీవ్ర సంక్షోభంలో ఉంది. అదే కాకుండా ఇతర రాష్ట్రాలు, ఈ పౌల్ట్రీ రంగాన్ని ఓవర్‌టేక్ చేసే ప్రమాదం ఉంది. వేరే రాష్ట్రాల్లో పౌల్ట్రి రంగానికి.....

(బెల్)

అధ్యక్షా, మీరు నాకు గంట సమయం ఇస్తానని చెప్పారు.

**మిస్టర్ స్పీకర్** :- ఇతర సభ్యులు మాట్లాడకుండా ఉంటే సరే. నో ప్రాబ్లమ్,

శ్రీ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి:- వేరే రాష్ట్రాల్లో పౌల్ట్రీ సెక్టార్‌కి పెద్ద ఎత్తున రాయితీలు, ఇన్సెంటివ్స్ ఇవ్వడం జరుగుతోంది. ఉత్తర ప్రదేశ్‌లో పది సంవత్సరాల వరకు ఇంట్రెస్ట్ సబ్సిడి, ఒరిస్సాలో 25 శాతం క్యాపిటల్ సబ్సిడీ, ఒరిస్సా, ఉత్తర్ ప్రదేశ్, రాజస్థాన్‌లో అగ్రికల్చర్ స్టేటస్ పౌల్ట్రి, బీహర్‌లో పౌల్ట్రీ ఫార్మర్స్‌కి ఉచితంగా ల్యాండ్ ఇస్తున్నారు. మన ప్రక్కన ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో పౌల్ట్రీ ఫార్మర్స్‌కి 7 శాతం కంటే ఎక్కువ ఇంట్రెస్ట్‌ని పే చేయాల్సి వస్తే, ఆ పూర్తి ఇంట్రెస్ట్‌ని రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుంది. ఈ రోజు తెలంగాణ రాష్ట్రం ముందుకు వచ్చి పౌల్ట్రి సెక్టార్‌ని ఆదుకోకపోతే, ఈ రంగం కొలాప్స్ అయ్యే పరిస్థితి ఉంది. పౌల్ట్రీ ఫార్మర్స్ తరఫు నుంచి మీ ద్వారా ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

**10.40 ఉ.** ఇంట్రస్ట్ 7శాతం కంటే అధికంగా పౌల్ట్రీ సెక్టారులో, పౌల్ట్రీ ఫార్మర్స్ కట్టాల్సి వచ్చినప్పుడు అది రాష్ట్ర ప్రభుత్వమే భరించాలి. ప్రస్తుతం ఈ ప్రాక్టీస్ ఉత్తర్‌ప్రదేశ్, ఆంధ్రప్రదేశ్‌లో

జరుగుతుంది. మీరు మొదటి సంవత్సరంలో మార్క్‌ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొని కొంత సబ్సిడీ మీద పౌల్ట్రీ రంగానికి ఏర్పాటు చేశారు. కానీ, ఆ ప్రాక్టీసులు మీరు ఇప్పుడు మానివేశారు. ఒరిస్సాలో, ఉత్తరప్రదేశ్‌లో జరుగుతున్నట్లుగా మీరు పౌల్ట్రీ ఫార్మింగ్‌కు ప్రమోట్ చేయడానికి క్యాపిటల్ సబ్సిడీ ఇవ్వాలి. కొన్ని రాష్ట్రాల్లో ఇస్తున్నట్లుగా - Agriculture status should be given to Poultry. ఈ రోజు తెలంగాణలో పౌల్ట్రీ ఫార్మర్స్, పౌల్ట్రీ రంగం, పౌల్ట్రీ సెక్టారు సివియర్ క్రైసెస్‌లో ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోకుంటే కొలాప్స్ అయ్యే పరిస్థితికి వస్తుంది. రాష్ట్రప్రభుత్వం వాళ్లు చేసే దానికి అదనంగా కేంద్ర ప్రభుత్వంతో ఇంట్రవీన్ సై, లోన్ రిపేమెంట్ మీద రెండేళ్ల మారటోరియం ఇప్పించాలని అదే విధంగా రెండేళ్ల వరకు ఇంట్రస్ట్ ఇప్పించాలని కోరడమైంది.

శ్రీ ఈటల రాజేందర్ (ఆర్థిక శాఖ మంత్రి):- అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పౌల్ట్రీ ఫార్మర్స్ అసోసియేషన్ గౌరవ ముఖ్యమంత్రి కేసిఆర్‌గారిని కలవడం జరిగింది. కలిసిన వెంటనే తెలంగాణ రాష్ట్రం పౌల్ట్రీ రంగంలో దేశానికే ఆదర్శంగా ఉంది. నెంబర్ వన్ స్థానంలో ఉంది. పౌల్ట్రీని డెవలప్ చేసింది కూడా తెలంగాణ బిడ్డ బి.వి.రావుగారు. ఈ స్థానాన్ని పదిలపరచడం కోసం ఈ స్థానాన్ని కాపాడడం కోసం మీరు పౌల్ట్రీకి కొన్ని రాయితీలు ఇవ్వాలని కోరారు. వారు కోరిన ప్రకారం కరెంట్ పర్ యూనిట్ రూ2ల సబ్సిడీ తెలంగాణ రాష్ట్రప్రభుత్వం అందించింది. అప్పటి నుంచే పౌల్ట్రీ ఫార్మర్స్ కంజూమ్ చేసేటువంటి కరెంట్‌కి ఒక యూనిట్‌కు రెండు రూపాయల చొప్పున సబ్సిడీని అందించాము. రెండవది వారు మొక్క జొన్నకు ఫీల్డ్ కాస్ట్ బాగా పెరిగింది 1750, 1800 రూపాయలకు మొక్కజొన్నలు ధర పలుకుతున్నప్పుడు, మార్క్‌ఫెడ్ ద్వారా మా దగ్గర ఉన్న స్టాక్‌ను 1350రూపాయలకు ఇచ్చి పౌల్ట్రీ రంగాన్ని ఆదుకున్నాము.

వారు అప్పుడు కోరిందేమంటే, కరెంట్ చాలా తీవ్రమైన సంక్షోభంలో ఉంది జనరేటర్లు వాడుతున్నాము, కాబట్టి 24గంటల కరెంట్ కావాలని కోరినప్పుడు, ఆటోమెటిక్‌గా ఆరు నెలల కాలంలో పౌల్ట్రీ ఫార్మర్స్ ఎవరూ కూడా జనరేటర్లు లేకుండా కరెంట్ వాడుతున్న మాట వాస్తవం. ఈ రోజు 20 వేల కోట్ల రూపాయల టర్నోవర్ ఉండి డైరెక్ట్‌గా, ఇన్‌డైరెక్ట్‌గా 5లక్షల మందికి ఉపాధి కల్పించేటటువంటి ఈ రంగం GSDPకి కూడా గొప్ప కాంట్రిబ్యూషన్ ఉన్నటువంటిది ఈ రంగం కాబట్టి మొన్న జిఎస్‌టి బిల్లు రాబోతున్న సందర్భంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆ కౌన్సిల్‌లో ఇప్పటి వరకు ఏదైతే ట్యాక్స్ లేకుండా ఉందో, జీరో ట్యాక్స్ గా ఉందో దాన్ని అలాగే కొనసాగించాలని, అదే విధంగా అగ్రికల్చరల్ స్టేటస్ కూడా గుర్తించాలని, మేము అక్కడ ప్రపోజల్ పెట్టాము. పౌల్ట్రీ రంగం గురించి మాట్లాడుతున్నప్పుడు, మీరే అక్కడ నుంచి మాట్లాడుతూ విమర్శ చేశారు. నాకు తెలిసి జీవన్‌రెడ్డిగారు అనుకుంటా, పౌల్ట్రీ రైతుల మీద ఉన్న ప్రేమ మీకు రైంతాంగం మీద లేదనే విమర్శ అక్కడ నుంచి వచ్చింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పౌల్ట్రీ రంగాన్ని ఆదుకోవడంలో ఎప్పుడు కూడా ముందంజలో ఉంది అనడానికి ఈ విషయాలు చెబుతున్నాను.

శ్రీ ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి:- గౌరవ ఆర్థిక శాఖ మంత్రిగారికి తెలియని విషయం కాదు. వారే పౌల్ట్రీ ఫామ్ ఓనర్. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు కూడా ఆ రోజు రూ.5లు ఎలక్ట్రిసిటీ చార్జ్ ఉన్నప్పుడు రూ. 1.25 పైసా సబ్సిడీ ఇచ్చి 3.75 పైసలు ఛార్జ్ చేసేవారు. ఇప్పుడు మీరు ఆరు రూపాయలు అంటే రెండు రూపాయలు సబ్సిడీ పోతే, నాలుగు రూపాయలు ఛార్జ్ వేస్తున్నారు. అందులో పెద్దతేడా ఏమి లేదు. పౌల్ట్రీ రంగం తెలంగాణ ఏర్పడినప్పుడే ఈ భారతదేశంలో ప్రముఖ స్థానంలో ఉంది. పౌల్ట్రీ రంగాన్ని మీరు వెంటనే ఆదుకోవాలని మనవి చేస్తున్నాను. అదే విధంగా డైరీ విషయంలో, ఈ రోజు విజయ డైరీ ఫార్మర్స్‌కి తెలంగాణ ప్రభుత్వం లీటర్‌కు నాలుగు రూపాయలు ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తోంది. గత శాసనసభ బడ్జెట్‌లో కూడా ఈ విషయంపై మనం చర్చించాము. నాలుగు రూపాయలు సబ్సిడీ కేవలం విజయడైరీకి ఇస్తున్నారు కాబట్టి, అది తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల్లోని రైతులకు ఇస్తే బాగుంటుందని అడుగుతున్నారు.

ఈ రోజు వివిధ కారణాల వల్ల గత సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రంలో మిల్క్ ప్రొడక్షన్ 20శాతం తగ్గింది. ఇప్పుడు we are not self-sufficient in milk production. హైదరాబాద్ లాంటి నగరానికి ప్రతి రోజూ 25 లక్షల లీటర్లు మిల్క్ సప్లై అవసరం ఉంటే, విజయ డైరీ కేవలం మూడున్నర లక్షలు సప్లై చేయగలుగుతోంది. నల్గొండ, రంగారెడ్డి కోఆపరేటివ్ 75 వేల లీటర్లు, హెరిటేజ్ రెండు లక్షలు, అమూల్‌పాలు గుజరాత్ నుంచి ప్రతి రోజు లక్షలీటర్లు కర్ణాటక మిల్క్ ఫెడరేషన్ నుంచి 80 వేల లీటర్లు, ఈ విధంగా ప్రక్క రాష్ట్రాలు కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర హైదరాబాద్ నగరానికి పాలను సప్లై చేస్తున్న విషయం మీకు తెలియజేస్తున్నాను. మీరు ఈ బడ్జెట్‌లో పెద్దఎత్తున గొర్రెలకు 75 శాతం సబ్సిడీతో పథకం ప్రవేశపెట్టారు. కాంగ్రెస్ పార్టీ కూడా అందుకు ఆహ్వానిస్తోంది. అదే విధంగా ఈ రోజు తెలంగాణలో మిల్క్ ప్రొడక్షన్ పడిపోయింది కాబట్టి రైతులను ఆదుకోవాలి. "పశుక్రాంతి పథకం" ద్వారా ఈ పాడిపశువులను

50శాతం సబ్సిడి మీద సప్లై చేశారు. ఈ పాడిపశువులను తెలంగాణ మిల్క్‌లో సెల్ఫ్ సఫీషియంట్ కావడానికి 75 శాతం, 50 శాతం సబ్సిడి ఇచ్చి ఎంకరేజ్ చేయాలని మిమ్మల్ని రిక్వెస్ట్ చేస్తున్నాము.

తెలంగాణ రాష్ట్రంలో అత్యంత బాధాకరమైన విషయం. ఒక దిక్కు ఏమో, ప్రభుత్వం బంగారు తెలంగాణ, మనం దేశంలో నెం1, రెవెన్యూ గ్రోత్‌లో నెం 1,అన్ని విధాలుగా గొప్పలు చెప్పుకుంటుంటే, గత వారం కేంద్ర ప్రభుత్వ సంస్థ నేషనల్ క్రైమ్ రీసర్చ్ బ్యూరో వాళ్లు రిలీజ్ చేసిన ఫిగర్స్ ప్రకారం భారతదేశంలో ఒక కేంద్ర ప్రభుత్వ సంస్థ రైతుల ఆత్మహత్యల్లో తెలంగాణ రెండవ స్థానంలో ఉందని చెప్పింది. మహిళా రైతుల ఆత్మహత్యల విషయంలో మొదటి స్థానంలో ఉంది. ఇది అత్యంత బాధాకరమైన విషయం. ఈ ఫార్మర్స్ సూసైడ్స్ నివారించడంలో ప్రభుత్వ విఫలమైన మాట వాస్తవం. తెలంగాణ ఏర్పడిన తర్వాత 2700 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. శాసనసభలో చర్చ తర్వాత జి.ఓ. 421 పాస్ అయిన తర్వాత, ఆ జి.వో. ప్రకారం ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు రూ.6 లక్షలు ఎక్స్‌గ్రేసియా ఇవ్వాలి. అది కూడా ఇవ్వడం లేదు. రైతు ఆత్మహత్యల విషయంలో నేను గత సంవత్సరం మొత్తం లిస్ట్ పంపించాను. కానీ, ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన లేదు. నిజంగా సభ్య సమాజం తలదించుకునే విధంగా ఈ రోజు తెలంగాణ రాష్ట్రంలో రైతు ఆత్మహత్యలు జరుగుతున్నాయి. ఒక వార్ ఫూటింగ్‌గా ప్రభుత్వం చర్యలు తీసుకోకుంటే, ఇది మన రాష్ట్రానికి చెడ్డపేరు వచ్చే విధంగా ఉందని మనవి చేస్తున్నాను. ఎడ్యుకేషన్ ఫీజు రిఇంబర్స్‌మెంట్ గురించి చెబుతాను. టిఆర్ఎస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఉచిత నిర్బంధ విద్య సిబిఎస్‌సి సిలబస్‌తో వాళ్లు అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెడుతామన్నారు. KG to PG Compulsory and Free Education with CBSE Syllabus – English Medium. కానీ ఇప్పటి వరకు సుమారు 300 నుంచి 400 గురుకుల పాఠశాలు ప్రారంభించవచ్చు. మొత్తం తెలంగాణలో ఉన్న స్కూల్ గోయింగ్ విద్యార్థుల సంఖ్య సుమారు 50లక్షల మంది. ఇప్పుడు మీరు తెరచిన గురుకుల పాఠశాలల్లో పూర్తి స్ట్రెంథ్‌లో ఉన్నప్పుడు కూడా లక్ష విద్యార్థుల కంటే ఎక్కువగా ఉండరు.

**10.50 ఉ.** తెలంగాణ రాష్ట్రంలో కే.జి. టు పి.జి. ఇంప్లిమెంటేషన్ విషయంలో నిజంగా మీరు ఇచ్చిన ఎన్నికల హామీని సీరియస్‌గా ఇంప్లిమెంట్ చేయదలుచుకుంటే ఈ 50 లక్షల మంది ప్రైవేట్ స్కూళ్లకు కానీ గవర్నమెంట్ స్కూళ్లకు వెళ్లే విద్యార్థులకు కానీ, ఎన్నికల మేనిఫెస్టోలో ఉన్నట్లుగా ఉచిత నిర్భంద విద్యను ఏ విధంగా అమలు చేయబోతున్నారు? అదే విధంగా ఈ గురుకుల పాఠశాలల్లో 12వ తరగతి వరకు మాత్రమే ఉండగా, డిగ్రీ మరియు పీ.జి. విషయంలో ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రకటన కూడా రాలేదు. మొన్న శాసనసభలో ఈ గురుకుల పాఠశాలల మీద డిస్కషన్ జరిగినప్పుడు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ గురించి కూడా డిస్కషన్ అయింది. అధ్యక్షా మీ ద్వారా ప్రభుత్వానికి నేను మనవి చేసేదేమిటంటే ఈ కె.జీ. టు పీ.జీ. విషయంలో 50 లక్షల మంది ప్రైవేటు ప్రభుత్వ కళాశాలలకు వెళుతున్న విద్యార్థులకు ఏ విధంగా దీన్ని వర్తింప చేస్తారు? అదే విధంగా 14 లక్షల మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ కానీ డిగ్రీ కానీ, పి.జి. కానీ ప్రొఫెషనల్ కాలేజీలకు కానీ వెళుతున్నారు. వారికి ఏ విధంగా మీరు ఈ కే.జి. టు పి.జి.ని అమలు చేస్తారు? 3 సంవత్సరాలు గడిచిపోయింది. కాబట్టి కనీసం ఇప్పుడైనా మీరు క్లారిటీ ఇవ్వాలని మేము డిమాండ్ చేస్తున్నాము.

ఫీజు రీఇంబర్స్‌మెంట్ విషయంలో ఇదే శాసనసభలో గౌరవ ముఖ్యమంత్రి గారు డిసెంబర్ నెలలో ఒక ప్రకటన చేశారు. 2015–16కు సంబంధించిన పూర్తి బకాయిలను మార్చి 31 లోపల విడుదల చేస్తామని చెప్పినా ఈ రోజు వరకు ఆ బకాయిలు విడుదల కాలేదు. ఫీజు రిఇంబర్స్‌మెంట్ స్కీమ్‌లో ప్రభుత్వం కాలేజీలకు ఇవ్వాల్సిన మొత్తం రూ.388 కోట్ల బకాయిలు ఈ రోజు వరకు అలాగే ఉన్నాయి. 2016–17 సంవత్సరానికి సంబంధించి కూడా ఒక్క రూపాయి విడుదల కాలేదు.

**శ్రీ ఈటల రాజేందర్:–** అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం వచ్చే నాటికి ఒక సంవత్సరం బాకీ అలాగే ఉందని, ఏ అకాడమిక్ ఇయర్ డబ్బులు ఆ అకాడమిక్ ఇయర్‌లో కాకుండా తదుపరి అకాడమిక్ ఇయర్ బిగినింగ్‌లో చెల్లిస్తారని గౌరవ ముఖ్యమంత్రి గారు స్పష్టంగా చెప్పారు. 2015–16 అకాడమిక్ ఇయర్ బకాయిలన్నింటిని కూడా చెల్లించాము. అందులో ఇంకా వందో రెండు వందల కోట్లో పోతున్నాయి తప్ప ఎక్కడ కూడా బాకీ లేదు. ఇంటర్మీడియట్ డిగ్రీ విషయంలో మేము చెల్లించిన బకాయిలు కాకుండా, ఇంకా బ్యాలెన్స్ మిగిలి ఉంది. ముఖ్యమంత్రి గారు ప్రకటించినట్లుగా కేవలం ఈ 2016–17 అకాడమిక్ ఇయర్ తప్ప గతంలోని అకాడమిక్ ఇయర్‌లలో ఎక్కడా పెండింగ్ లేదు. మార్చి 31 లోపున ఒక్క రూపాయి కూడా బకాయి లేకుండా చెల్లిస్తామని చెప్పాము, దానికి కట్టుబడి చెల్లించాము.

**శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి:–** గౌరవ ఆర్థిక మంత్రి గారు ఈ విషయంలో మరొక్కసారి చెక్ చేసుకోవాలి. మాకున్న సమాచారం మేరకు ఫీజు రిఇంబర్స్‌మెంట్ రాని కాలేజీ వాళ్లే మాట్లాడారు. మొన్న శనివారం వరకు అయితే విడుదల కాలేదు.

Rs. 388.00 crores due for 2015-16 has to be cleared by the State Government. శనివారం వరకు అయితే విడుదల కాలేదని నేను మనవి చేస్తున్నాను. ఆ కాలేజీల డాక్యుమెంటరీ ఎవిడెన్స్ కూడా ఇవ్వడం జరిగింది. ఫీజు రిఇంబర్స్‌మెంట్ రాకున్నా విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా, మేము కాలేజ్ యాజమాన్యంతో మాట్లాడి ఆ విద్యార్థికి సర్టిఫికేట్ ఇచ్చే విధంగా గవర్నమెంట్ ఆదేశాలు ఇస్తుందని చెప్పి శాసనసభలో ముఖ్యమంత్రి గారు చెప్పడం జరిగింది. వాస్తవంగా క్షేత్ర స్థాయిలో ఆ పరిస్థితి లేదు. ఉదాహరణకు ఇప్పుడు అకాడమిక్ ఇయర్ మార్చి అయిపోతోంది. ఎగ్జామ్స్ అయిపోయి పిల్లలకు సర్టిఫికేట్లు వచ్చే సమయంలో యాజమాన్యాలు పిల్లలను ఇబ్బంది పెడుతున్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం సమయంలో ఈ సంవత్సరం ఫీజు వచ్చే సంవత్సరం ఇచ్చే వారని తెలియజేస్తున్నాను. గౌరవ మంత్రి గారు మరొక్క సారి చెక్ చేసుకోండి. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న చివరి సంవత్సరం తప్పితే, ప్రతి సంవత్సరం అక్టోబర్, నవంబర్ నెలల్లో 50 శాతం ఫీజు రిఇంబర్స్‌మెంట్ కాలేజీలకు ఇచ్చే వాళ్లు. మిగిలిన బ్యాలెన్స్ 50 శాతం తదుపరి అకాడమిక్ ఇయర్ స్టార్టింగ్‌లో ఇచ్చే వారు. ఈ రోజు ఈ రాష్ట్రంలో చాలా మంది నిరుపేద విద్యార్థులకు కాలేజీ యాజమాన్యాలు సర్టిఫికేట్ ఇవ్వని విషయం వాళ్లు రిక్రూట్‌మెంట్‌లో పాల్గొనలేని విషయం కూడా నేను మీకు మనవి చేస్తున్నాను.

అధ్యక్ష, దళితులకు సంబంధించిన ఇష్యూ. ఈ మధ్య ఆర్థిక మంత్రి గారు, ముఖ్యమంత్రి గారు శాసనసభలో ఈ 3 ఎకరాల స్కీమ్ విషయంలో జవాబు చెబుతూ, ఆశ్చర్యకరంగా ఆర్థిక మంత్రి గారి స్టేట్‌మెంట్‌లో from 1970 to 2014 total land purchased and distributed was only RS.1242.00 crore. నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని అడగదలుచుకున్నాను. ప్రతి దళిత కుటుంబానికి వ్యవసాయం చేసుకోవడానికి 3 ఎకరాల భూమి ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో మీరు హామీ ఇచ్చారు. గతంలో ఏమి జరిగిందో మీ ప్రభుత్వ లెక్కలే నేను మనవి చేస్తున్నాను. ఏ స్థాయిలో భూమి లేని దళితులకు, నిరు పేదలకు భూ పంపిణీ జరిగిందంటే మీరు చెప్పిన ఫిగర్స్‌నే నేను కరెక్ట్ చేస్తున్నాను. 1989 నుంచి 2014 వరకు అప్పుడున్న ప్రభుత్వాలు 17 లక్షల 48 వేల ఎకరాలు దళితులకు, గిరిజనులకు, నిరుపేదలకు, భూమి లేని వారికి మొత్తం 5 లక్షల 75 కుటుంబాలకు 5.75 లక్షల ల్యాండ్ లెస్ పూర్‌కు డిస్ట్రిబ్యూట్ చేయడం జరిగింది. దాంట్లో 2 లక్షల పై చిలుకు దళిత కుటుంబాలు ఉన్నాయి. అప్పుడు డిస్ట్రిబ్యూషన్ లక్షల్లో జరిగితే, నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని సూటిగా ఒక ప్రశ్న అడగాలనుకుంటున్నాను. మీరు మీ ఎన్నికల మేనిఫెస్టోలో చాలా స్పష్టంగా ప్రతి దళిత కుటుంబానికి మూడు ఎకరాల భూమి ఇస్తామని, రెండు ఎకరాలు ఉంటే ఇంకో ఎకరం కొనిస్తాము. ఒకవేళ ఎకరం ఉంటే ఇంకో రెండు ఎకరాలు కొనిస్తామని చెప్పడం జరిగింది. ఇప్పుడు భూమి దొరకలేదని చెబితే అది ఏ విధంగా న్యాయమని నేను మనవి చేస్తున్నాను.

దళితులకు భూ సేకరణ విషయంలో, భూములు కొనే విషయంలో ప్రభుత్వం సీరియస్‌గా లేదని తెలంగాణలోని యావత్ దళిత సమాజం నిరసన తెలియజేస్తున్నారు. అదేవిధంగా మొన్న గౌరవ సభ్యులు సంపత్ గారు తెలియజేసినట్లుగా, 2016-17 సంవత్సరానికి మార్చి 31తో ముగిసే ఆర్థిక సంవత్సరంలో ఈ ఎకనామిక్ సపోర్ట్ స్కీమ్స్ క్రింద, లోన్ కం సబ్సిడీ స్కీమ్స్ క్రింద, తెలంగాణ రాష్ట్రంలోని ఒక్క దళితుడికి సహాయం చేయకపోవడం చాలా దురదృష్టకరం బాధాకరమని మనవి చేస్తున్నాను. దళిత ఎంట్రప్రెన్యూర్స్‌కు శాసనసభలో బయట పెద్ద పెద్ద ప్రకటనలు వస్తున్నాయి. కానీ వాస్తవంగా ఒక్క రూపాయి కూడా దళిత ఎంట్రప్రెన్యూర్స్‌కు చేరలేదని చెప్పి ఈ ప్రభుత్వానికి మీ ద్వారా తెలియజేస్తున్నాను. గిరిజనుల విషయానికి వస్తే, గౌరవ ముఖ్యమంత్రి కె.సి.ఆర్ గారు, ఆనాడు టి.ఆర్.ఎస్. పార్టీ అధ్యక్షుడిగా టి.ఆర్.ఎస్. పార్టీ అధికారంలోకి వస్తే మొట్టమొదటి జి.ఓ. లో 12 శాతం రిజర్వేషన్లను గిరిజనులకు ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పలు మార్లు చెప్పి, ఇప్పటికే 3 సంవత్సరాలు దాటిపోయింది. ఆ 12 శాతం రిజర్వేషన్‌లో వాల్మీకి బోయలను, కాయిత లంబాడలను కూడా ఆడ్ చేస్తామని చెప్పారు. ఈ రోజు వీళ్లను గిరిజనులుగా గుర్తించిందీ లేదు. 12 శాతం రిజర్వేషన్ ఇచ్చిందీ లేదు.

**11.00 ఉ.**

12 శాతం రిజర్వేషన్ ఇవ్వలేదు. భారత రాజ్యాంగం ప్రకారం జనాభా లెక్కల ప్రకారం దళితులకు గిరిజనులకు ఉద్యోగాలలో, విద్యావకాశాలలో రిజర్వేషన్ ఇవ్వవలసిన అవసరం ఉంది. కాని సెన్సెస్ ప్రకారం తెలంగాణలో గిరిజనుల జనాభా 9.34 శాతం మంది ఉంటే కనీసం వారి పాపులేషన్ ప్రకారం మూడు సంవత్సరాలలో ఈ రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్ కల్పించకపోవడం చాలా దురదృష్టకరమని మనవి చేస్తున్నాను. అదే విధంగా టిఆర్ఎస్ పార్టీ పెద్దలు గతంలో లంబాడా తండాలలో ఆదివాసీ గూడేలను గ్రామ పంచాయితీలుగా చేస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టారు. దాని గురించి ప్రస్తావన లేదు. మైదాన ప్రాంతాలలో ఉండే గిరిజనులకు ఐటిడిఎ శాంక్షన్ చేస్తామన్నారు. ఆ విషయంలో ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదు. ఎ.పి., రీ ఆర్గనైజేషన్ యాక్ట్‌లో గిరిజనులకు ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామన్నారు. ఆ విషయంలో కూడా

ప్రోగ్రెస్ లేదు. ముఖ్యమంత్రిగారు గిరిజనులకు కూడా ప్రతి గిరిజన కుంటుంబానికి మూడెకరాల భూమి ఇస్తామన్నారు. ఈ రాష్ట్రంలో ఒక్క గిరిజన కుటుంబానికి కూడా మూడెకరాల భూమి ఇవ్వని పరిస్థితి తెలంగాణలో నెలకొంది. గిరిజనుల రిజర్వేషన్ విషయంలో చెల్లప్ప కమిటీ వేశారు. ఇప్పటి వరకు నాలుగు సార్లు ఎక్స్‌టెండ్ చేశారు. మొన్న రీసెంట్‌గా 2018వరకు పొడిగించారు. ఎందుకు డిలే చేస్తున్నారో ప్రభుత్వం జవాబు చెప్పాలి. గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్ రావాలో అది కూడా రాకుండా పోయింది. మీ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

ఎన్.టి. రామారావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గిరిజనులకు రిజర్వేషన్ పెంచినప్పుడు ఏ కమీషన్ వేయలేదు, ఏ కమిటీ వేయలేదు. G.O. Ms. No. 167 issued on 15th July, 1986 increased S.T reservation from 4% to 6% as per 1981 Census figures. సెన్సెస్ ఫిగర్స్ ప్రకారం ఎక్సర్‌సైజ్ ఏమీ లేకుండా గిరిజనులకు రిజర్వేషన్ పెంచిన ప్రిసిడెంట్ ఉంది. ప్రభుత్వం తప్పనిసరిగా గిరిజనులకు వారి పాపులేషన్ పర్సెంటేజ్ ప్రకారం రిజర్వేషన్ కల్పించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుంది. అదే విధంగా ఫారెస్ట్ రైట్స్ యాక్ట్ 2006 ప్రకారం ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులకు 3,30,000 ఎకరాలకు వ్యక్తిగత హక్కులు కల్పించడం జరిగిందని మనవి చేస్తున్నాను. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఫారెస్ట్ రైట్స్ యాక్ట్ ఉల్లంఘన జరుగుతుంది. గతంలో ఇచ్చిన భూములు వెనుకకు తీసుకోవడానికి ఖమ్మం జిల్లాలో ప్రయత్నం చేస్తున్నారని తెలియ చేస్తున్నాను.

పరిశ్రమలు, ఐటి సెక్టార్‌కు సంబంధిత మంత్రిగారు సభలో లేరు. దాని గురించి రెండు, మూడు విషయాలు చెబుతాను. ఈ సభ ద్వారా I want to place on record ఎప్పుడు మాట్లాడినా మేమే నెంబర్– 1 అని అంటున్నారు. వారు మాట్లాడిన Department of industrial policy and promotionకు సంబంధించి తెలంగాణ రాష్ట్రం భారత దేశంలో ఇండస్ట్రియల్ ఇన్వెస్ట్‌మెంట్‌ను అట్రాక్ట్ చేసే విషయంలో భారత దేశం ఆరవ స్థానంలో ఉంది. 2016 లెక్కలు చూస్తే కర్నాటక రాష్ట్రం మొదటి స్థానంలో రూ. 1,54000 కోట్లు, గుజరాత్ రాష్ట్రం రూ. 56000 కోట్లు, మహారాష్ట్రం రాష్ట్రం రూ. 32000 కోట్లు , ఆంధ్రప్రదేశ్ రూ.34000 కోట్లు, ఒరిస్సా రాష్ట్రం రూ. 22000 కోట్లు, తెలంగాణ రాష్ట్రం రూ. 22000 కోట్లు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అనే దానిని పదే పదే ప్రచారం చేసుకుంటున్నారు. నేను ఈ సభలో ఆన్ రికార్డ్ చెప్పదలచుకున్నాను. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఒక ప్రొసిజర్ మాత్రమే. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఎవరో మెంబర్ మార్క్స్ ఇస్తే ఇండస్ట్రియల్ ఇన్వెస్ట్‌మెంట్ వచ్చినట్లు కాదు, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అనేది ఒక ప్రాసెస్ మాత్రమే. కానీ భారత దేశంలో ఈరోజు డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇండిస్ట్రియల్ పాలసీ అండ్ ప్రమోషన్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ప్రకారం తెలంగాణ రాష్ట్రం ఆరవ స్థానంలో ఉంది. ఐటి విషయంలో కూడా పదే పదే ఆ మంత్రిగారు తెలంగాణ భారతదేశంలోనే నెంబర్ – 1 అని అంటారు. ఐటి ఎక్స్‌పోర్ట్స్‌లో భారతదేశంలో కర్నాటక రాష్ట్రం నెంబర్–1 స్థానంలో ఉంది. కర్నాటక రాష్ట్రంలో ఎక్స్‌పోర్ట్స్ రూ.2.2లక్షల కోట్లు , మహారాష్ట్రలో రూ.1.3 లక్షల కోట్లు, తమిళనాడులో రూ.95 కోట్లు బిజినెస్ జరుగుతోంది. భారతదేశంలో ఐటిలో తెలంగాణ రాష్ట్రంలో నాలుగవ స్థానంలో ఉందని మనవి చేస్తున్నాను.

ఈ శాసనసభలో కొన్ని ముఖ్యమైన విషయాలు చెబుతాను. ప్రజాస్వామ్యం కాపాడే విషయాలు చెప్పదలచుకున్నాను. ధర్నాచౌక్‌లో అన్ని పార్టీలు, ప్రజాసంఘాలు నిరసన తెలిపే అవకాశం ఉండేది. కాని ఏ కారణం లేకుండా అక్కడ నివసిస్తున్న వారు ఏ కంప్లైంట్ చేయకపోయిన, ఆ ఏరియాకు చెందిన గౌరవ సభ్యులు డా.లక్ష్మణ్‌గారు ముషీరాబాద్ నియోజక వర్గంలో ఎవరు అబ్జక్ట్ చేయకపోయినా, కేవలం ప్రజాస్వామ్యాన్ని అణచి వేయాలని ఈ ప్రభుత్వం ధర్నాచౌక్‌ను షిఫ్ట్ చేయడం కరెక్ట్‌కాదని మనవి చేస్తున్నాను.

అదే విధంగా జర్నలిస్ట్‌లు, అడ్వకేట్స్, ప్రభుత్వోద్యోగుల విషయంలో ఒక విషయం విజ్ఞప్తి చేస్తాను. ప్రభుత్వ ఉద్యోగులకు ఇంక్రిమెంట్, ఫిట్‌మెంట్ ఇస్తామని ప్రకటించారు. గవర్నమెంట్ ఉద్యోగులు మొత్తుకుంటున్నారు. వారికి పిఆర్‌సి ఏరియర్స్ ఇంకెంతకాలం లేటవుతుందని అంటున్నారు. పిఆర్‌సి ఏరియర్స్ సుమారు రూ.3000కోట్లు అని కిషన్‌రెడ్డిగారు అంటున్నారు. నాకు కరెక్ట్ ఫిగర్ తెలియదు. కాని మీరు ఇచ్చిన ఇంక్రిమెంట్ రెండు సంవత్సరాల నుండి ఏరియర్స్ ఇవ్వాలని కోరుతున్నాను. నిన్న , ఈరోజు పేపర్‌లో వస్తున్న విషయం ఏమిటంటే మహదేవ్‌పూర్ వద్ద వైల్డ్ లైఫ్ హంటింగ్ విషయంలో మంత్రుల కొడుకులున్నారని, ఆ విషయం మీడియాలో సెన్సేషన్ అవుతోంది. ఒక అధికార పార్టీకి చెందిన జెడ్‌పిటిసి అక్బర్ ఖాన్ ఉన్నారని, ప్రభుత్వం కావాలని ఆ కేసు విషయంలో అసలున్న వాళ్ల పేర్లను తప్పించి, ఇంకొకరి పేర్లను పెట్టాలని మీడియాలో ప్రచారం జరుగుతోంది. మీ ద్వారా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది. వైల్డ్ లైఫ్ హంటింగ్ సీరియస్ కేసు. ఆ కేసు దేనిని అట్రాక్ట్ చేస్తుందో మనకు తెలుసు. హోమ్ మంత్రిగారు సభలో ఉన్నారు. తప్పనిసరిగా చర్యలు తీసుకోవాలి. ఎవరినీ

ఉపేక్షించవద్దని మనవి చేస్తున్నాను. ఈ అప్రాప్రియేషన్ బిల్‌లో చర్చ సందర్భంగా రీఅప్రాప్రియేట్ చేయవలసిందిగా కొన్ని డిమాండ్స్‌ను మీ ముందు పెడుతున్నాను.

11.10 ఉ. రైతులను ఆదుకోవడానికి, వారికి MSPకి అదనంగా బోనస్ ఇవ్వడానికి, మిర్చి లాంటి పంటలను ప్రొక్యూర్ చెయ్యడానికీ, వెయ్యి కోట్ల రూపాయలతో మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్‌ను రీఅప్రాప్రియేట్‌చేసి, ఈ రోజు ప్రకటించాలని కోరుతున్నాను. అదే విధంగా, వచ్చే అకడమిక్ ఇయర్‌కి సంబంధించి మీరు రూ. 1900 కోట్లు ఫీజ్‌రీయింబర్స్‌మెంట్‌కోసం బడ్జెట్‌లో కేటాయించారు. దానికి రూ. 2500/ కోట్లు ఖర్చు అవుతుంది. ఫీజ్ రీయింబర్స్‌మెంట్‌కె రూ. 1900/ కోట్ల నుండి రూ. 2500/ కోట్లకు పెంచి, ఆ ఫైనాన్షియల్ ఇయర్‌లో ఫస్ట్ క్వార్టర్‌లోనే పూర్తి ఇన్స్‌టాల్‌మెంట్స్‌ను రిలీజ్ చెయ్యాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుంది. అదే విధంగా పౌల్ట్రీ రంగాన్ని ఆదుకోడానికి బడ్జెట్‌లో రూ. 100/ కోట్లు కేటాయించాలని కూడా కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుంది. అదే విధంగా వాటర్ గ్రిడ్, ఇరిగేషన్ టెండర్స్ ప్రక్రియ నాన్ ట్రాన్స్‌పరెంట్‌గా జరిగింది, కరప్షన్ కూడా జరిగింది అందువల్ల హౌస్ కమిటీ వెయ్యాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుంది. అదే విధంగా నేను ముందు చెప్పినట్లుగా, ప్రభుత్వ ఎంప్లాయిస్ విషయంలో, వాళ్లకివ్వవలసిన పి.ఆర్.సి ఎరియర్స్‌కి సంబంధించి బడ్జెట్‌లో కేటాయింపులు చెయ్యలేదు. గవర్నమెంట్ ఎంప్లాయిస్‌కిచ్చే ఎరియర్స్ విషయంలో తప్పనిసరిగా ప్రభుత్వం బడ్జెట్‌ను కేటాయించాలని తెలియజేస్తూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

**డా.కె. లక్ష్మణ్ (ముషీరాబాద్) :-** అధ్యక్షా, అప్రాప్రియేషన్ బిల్‌పై మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ గారు నాల్గవ సారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టినందుకు వారికి కూడా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. అప్రాప్రియేషన్ బిల్ అన్నప్పుడు, బడ్జెట్‌లో పొందుపరిచినటువంటి అంచనాలు, ఖర్చులు, వంటివన్నీ సభ ఆమోదం పొందాలి. ఏప్రిల్, 1 నుండి తెలంగాణ రాష్ట్రంలో, తెలంగాణ ప్రభుత్వం ద్వారా కన్సాలిడేటెడ్ ఫండ్ నుండి లక్షా నలభై తొమ్మిది వేల ఆరు వందల నలభై ఆరు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడానికి ఈ బిల్ సభ ఆమోదం పొందడానికి చర్చ జరుగుతోంది. గత మూడు సంవత్సరాలుగా బడ్జెట్ ప్రవేశపెట్టిన విధానం, బడ్జెట్ ఎస్టిమేట్స్, రివైజ్డ్ ఎస్టిమేట్స్, జరిగిన ఖర్చులు, ఇవన్నీ పరిశీలిస్తుంటే, కొత్త రాష్ట్రం, కొత్త ప్రభుత్వం, కొత్తదనాన్ని బడ్జెట్‌లో తీసుకొస్తున్నారని ఆశిస్తే, దానికి భిన్నంగా మూస పద్ధతిలో బడ్జెట్ ప్రవేశపెట్టడం, అప్రాప్రియేషన్ బిల్లు ఆమోదం పొందడం జరుగుతోంది. ఏ మాత్రం కేటాయింపులకు, ఖర్చులకు, పొంతన లేకుండా, పూర్తి వ్యత్యాసంతో కొనసాగుతున్న విధానాన్ని మనం చూస్తున్నాము. ఈ అప్రాప్రియేషన్ బిల్‌ని, వారి బడ్జెట్‌ని చూసిన తరువాత మోస్ట్‌ఇన్ అప్రాప్రియేట్‌గా ఉందనే భావన నాకు కలుగుతోంది. 2014-15 బడ్జెట్‌లో, పది మాసాల కోసం, లక్ష కోట్ల రూపాయల బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. వారు చెప్పినటువంటి గణాంక వివరాలు చూస్తే, అరవై రెండు వేల కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు అయ్యింది. మరుసటి సంవత్సరం 2015-16 లో, లక్షా పదిహేను వేల కోట్ల రూపాయల బడ్జెట్‌ను ప్రవేశపెడితే ఎనభై అయిదు వేల కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు అయినట్లుగా సమాచారం ఉంది. గత సంవత్సరం అంటే 2016-17 లో లక్షా ముప్పై రెండు వేల కోట్ల రూపాయలతో భారీ బడ్జెట్‌ను ప్రవేశపెడితే, ఇప్పుడున్నటువంటి సమాచారం మేరకు లక్ష కోట్ల రూపాయలు ఖర్చు అయినట్లు తెలుస్తోంది. 2017-18 సంవత్సరానికి దాదాపు లక్షా నలభై తొమ్మిది వేల రుపాయల బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఈ ఫిగర్స్ చూస్తుంటే, most ambitious and unrealistic గా ఉన్నాయి. ఈరకమైన వ్యత్యాసాలతో మనం అప్రాప్రియేషన్ బిల్‌ను ఆమోదించుకున్నట్లయితే, మీరు ప్లాన్ చేసిన ప్రాజెక్ట్స్ నిర్మాణం, పలు సంక్షేమ కార్యక్రమాలు ఏ రకంగా అమలు జరుగుతాయి? ఇవన్నీ తారుమారు అయ్యే అవకాశం లేదా? ఇవన్నీ అర్ధాంతరంగా ఆగిపోయే పరిస్థితి లేదా అని అడుగుతున్నాను. గత రెండు సంవత్సరాల బడ్జెట్‌ను మనం పరిశీలించినప్పుడు చూశాము. సంక్షేమం విషయంలో ఏ మేరకు కేటాయింపు చేసి, ఏ మేరకు ఖర్చు చేశారో మనం చూశాము. ఈ రకంగా మూడు సంవత్సరాలలో కేటాయింపులకు, ఖర్చులకు పొంతన లేకుండా ఉండడం వల్ల, ఊహాజనితమైన బడ్జెట్‌ల వల్ల అనుకున్న కార్యక్రమాలు తలకిందులై, దీర్ఘకాలంగా మన రాష్ట్రానికిష్టం వాటిల్లే ప్రమాదాలు కనబడుతున్నాయి. ఒక సారి నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన కేటాయింపులు, సవరణ చేసిన గణాంకాలు చూసినట్లయితే, అంచనాలు బారెడు, కేటాయింపులు జానెడు అన్నట్లుగా ఉంది. 2016-17 లో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు రూ. 7860.39/-కోట్లు కేటాయిస్తే దానిని సవరించి రూ. 2850/- కోట్లు చేయడం జరిగింది. కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ. 6280/- కోట్లు కేటాయిస్తే, దానిని రూ. 2280/- కోట్లకు సవరించారు. దేవాదుల ప్రాజెక్టుకు రూ. 697 కోట్లు కేటాయిస్తే, దానిని రూ. 590/- కోట్లుకు సవరించారు. కాంతనపల్లి

ప్రాజెక్టుకు సంబంధించి రూ. 200/ కోట్లు కేటాయిస్తే, దాన్ని రూ. 150/ కోట్లకు సవరించారు. ఈ రకంగా బడ్జెట్ ఎస్టిమేట్స్‌కి, రివైజ్డ్ ఎస్టిమేట్స్‌కి చివరికి ఎక్స్‌పెండీచర్‌కి వచ్చేసరికి ఇంతా తేడా ఉందనే నేను most un-realistic గా ఈ ఫిగర్స్ ఉన్నాయనే భావనను వ్యక్తం చేస్తున్నాను. 2015-16 లో రాష్ట్రతలసరి ఆదాయం లక్షా నలభై వేల ఆరు వందల ఎనభై మూడు రూపాయలుగా పేర్కొన్న మీరు, తలసరి అప్పు గురించి ప్రస్తావించలేకపోయారు. ఇవన్నీ చూస్తుంటే, ఏటా వాటా నికర తలసరి ఆదాయం లక్షా రూపాయలు మాత్రమే. 2016-17 లో రాష్ట్రసొంత ఆదాయాన్ని రూ. 72, 412.23/ కోట్లుగా అంచనా వేశారు. కాని సవరించిన అంచనాల ప్రకారం ఆదాయాన్ని ఎంత సమకూర్చుకున్నారంటే, రూ. 58,636 కోట్లు అధ్యక్షా. దాదాపు రూ. 14,000/ కోట్లు డిఫరెన్స్ ఉంది. అంటే almost 20% difference ఈ రాష్ట్ర ఆదాయానికి ఉందంటే ఎంత వ్యత్యాసముందో ఒకసారి చూడాలని కోరుతున్నాను. 2016-17 లో బడ్జెట్ అంచనాల ప్రకారం, కేంద్రం నుండి వచ్చే నిధులు రూ. 28,433.78 / కోట్లని మీరు ప్రస్తావించి, 2017-18 లో రూ. 43,862.67 / కోట్లు బడ్జెట్‌లో ప్రతిపాదించడం జరిగింది. అంటే దాదాపు యాభై శాతం గవర్న్‌మెంట్ ఆఫ్ ఇండియా నుండి వస్తుందని మీరు ప్రతిపాదించారు. కాని, మళ్లీ అదే బడ్జెట్‌లో మీరు, కేంద్రం నుండి వచ్చే నిధులలో నామమాత్రపు పెరుగుదల మాత్రమే కనబడుతుందని ఆశ్చర్యంగా ప్రకటించారు. అంటే యాభై అయిదు శాతం అడిషనల్ రెవెన్యూ వస్తుందని చెప్పిన మీరే నామమాత్రపు బడ్జెట్ కేంద్రం నుండి వస్తుందని కూడా చెప్పడం జరిగింది. అంతేకాకుండా, మీరు, వచ్చే ఆదాయంలో మీరు చూపించినటువంటి ఆదాయ మార్గాలలో, భూముల అమ్మకం ద్వారా ప్రతి సంవత్సరం పది నుండి పదకొండు వేల కోట్ల రూపాయలు ఆదాయం వస్తుందని చూపుతున్నారు. గతంలో రాలేదు, అంతకు ముందు రాలేదు, భవిష్యత్‌లో కూడా అంత డబ్బు వస్తుందని ఆలోచన, అవకాశం లేదని నేను భావిస్తున్నాను. ఈ విధంగా ఒక ఊహాజనకమైన అంకెలతో ఆదాయాన్ని సమకూర్చే విధానాన్ని బడ్జెట్‌లో పొందుపర్చారు.

**11.20 ఉ.**

వ్యవసాయ రంగం పూర్తిగా సంక్షోభంలోకి నెట్టివేయబడుతున్నందున రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎక్కడ కూడా రైతులకు భరోసా కల్పించే వ్యవసాయ ప్రణాళికను ఈ ప్రభుత్వం తీసుకరావడం లేదు. ఈ ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీని కూడా వాయిదాల పద్ధతిలో చెల్లిస్తున్నారు. ఇప్పటివరకు 4వ విడత రుణమాఫీ ప్రకటించినప్పటికీ నాకు తెలిసి రాష్ట్రంలో ఏ ఒక్క రైతుకు కూడా అదనంగా రుణమాఫీ అయిన దాఖలాలు లేవు. రైతు మీద ఇంకా అప్పు కొనసాగుతున్నదంటే ఈ రుణమాఫీ పథకం ఎంత ప్రహసనంగా మారిందనేది ఒకసారి ప్రభుత్వం ఆలోచించాలి. ఇప్పటివరకు ప్రభుత్వం చెల్లించిన రుణమాఫీ బకాయిలు చాలావరకు బ్యాంకులు వడ్డీలకు సరిపెట్టుకోవడం జరిగినందున రైతులకు కొత్త అప్పులు పుట్టకుండా రాష్ట్రంలోని రైతులను ఆత్మహత్యల నుంచి నివారించలేకపోయింది. ఆత్మహత్యలు నివారించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించి దానికోసం చర్చించుకోవాల్సిందిపోయి ఆత్మహత్యలు చేసుకున్న రైతులకు పరిహారం చెల్లిస్తామనే పద్ధతిలో ఆలోచింది తప్పితే కేంద్రప్రభుత్వం ప్రకటించిన ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన కింద పూర్తిస్థాయిలో రైతులను ఆదుకోలేకపోవడం, ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టం వాటిల్లే రైతులకు భారీఎత్తున పరిహారం చెల్లించే పథకాన్ని కేంద్రప్రభుత్వం ప్రవేశపెడితే దానిని కూడా రాష్ట్ర ప్రభుత్వం నీరుగార్చింది.

రాష్ట్రంలో భూసార పరీక్షలు జరిపిస్తే రైతులకు మేలు జరిగే పథకాన్ని కూడా పూర్తిస్థాయిలో అమలుచేయలేకపోయారు. డ్రిప్ ఇరిగేషన్‌లో కూడా కనీసం 15 శాతం కూడా ఖర్చు చేయలేకపోయారు. ఈ రాష్ట్రాన్ని విత్తన భాండాగారంగా మారుస్తామని ఈ ప్రభుత్వం చెప్పింది. కానీ నకిలీ విత్తనాలతో రైతులు నష్టపోతుంటే అటువంటి కంపెనీల మీద నేటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. మన దేశంలోనే ఎక్కువ సంఖ్యలో మన రాష్ట్రంలోని రైతులు ఆత్మహత్యలు చేసుకోవడం మనందరినీ కలవరపరుస్తున్నది. కాబట్టి వ్యవసాయ రంగాన్ని గట్టెక్కించే విధంగా మన బడ్జెట్‌లో పెద్దగా కేటాయింపులు లేని విషయాన్ని గుర్తుచేస్తున్నాను. మొత్తంగా చూస్తే రూ.1,49,636 కోట్లలో నిర్వహణ వ్యయం కింద రూ.60720 కోట్లు అయితే ప్రగతి పద్దు కింద రూ.88,38.08 కోట్లు ప్రతిపాదించారు. నిర్వహణా వ్యయం కంటే ప్రగతి పద్దు ఎక్కువగా ఉందని గొప్పగా చెప్పారు. కానీ వాస్తవంగా చూసినట్లైతే రేపు మారేటటువంటి రివైజ్డ్ అంచనాల వల్ల కోత పడేది మళ్లీ ప్రగతి పద్దుకేనా కాదా అనేది ఆర్థిక శాఖామంత్రిగారు వివరించాలి.

మిషన్ భగీరథ పథకం ద్వారా డిసెంబర్,2017 నాటికి రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు నదీ జలాలను చేరవేసే విధంగా కార్యాచరణ అమలవుతోందని గౌరవ మంత్రిగారు చెప్పారు. రాష్ట్రంలో ఉండే 24,248 గ్రామీణ ఆవాసాలకు, 60వేల మునిసిపాలిటీలకు, ఓఆర్ఆర్

పరిధిలో ఉండే అన్ని గ్రామాలకు ఈ పథకం ద్వారా త్రాగునీరు లభిస్తుందని చెప్పారు. కానీ ఈ ప్రభుత్వమే రాతపూర్వకంగా ఈ సభకు ఇచ్చిన జవాబులో ఇప్పటివరకు 1329 ఆవాసాలకు మాత్రమే రక్షిత మంచినీరు చేరుకున్నదని చెప్పారు. ఆ రకంగా చూసినట్లైతే మొత్తం 48,919 కిలోమీటర్లు, పైప్‌లైను 20,225 కిలోమీటర్లు మాత్రమే పైప్‌లైను వేయడం జరిగింది. మొత్తం ప్రాజెక్టు వ్యయం రూ.43,792 కోట్లలో ఖర్చు చేసింది కేవలం రూ.10 వేల కోట్లు మాత్రమే. ఈ సంవత్సరం బడ్జెట్‌లో కేటాయించింది మాత్రం రూ.3వేల కోట్లు. అంటే నిర్ణీత సమయంలో అప్పు పొందడం, పైప్‌లైను వేసి అన్ని ఆవాసాలకు నీరందించడమున్నది సుధూర కలగానే ఉంది తప్పితే 2017వ సంత్సరంలోపల అన్ని గ్రామాలకు మంచినీరు అందిస్తామనేది ఒక మిథ్యగానే మిగులుతుందనే విషయాన్ని నేను ప్రభుత్వానికి స్పష్టం చేస్తున్నాను.

రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణానికి సంబంధించి ఈ ప్రభుత్వం 2 లక్షల 60వేల ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టి పూర్తి చేస్తామని చెప్పింది. వాస్తవంగా ఫిబ్రవరి,2017 నాటికి 1420 ఇండ్లు మాత్రమే కట్టించారు. 16వేల పైచిలుకు ఇండ్లు ఇంకా ప్రోగ్రెస్‌లో ఉన్నాయని చెప్పారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ సాగునీటి పనులు కొనసాగుతున్నందున కాంట్రాక్టర్లు ఇండ్ల నిర్మాణంపై ఆసక్తి చూపించడం లేదు, అందువల్లనే టెండర్లలో వాళ్లు భాగస్వాములు కాలేదని చెప్పారు. జి.హెచ్.ఎం.సి పరిధిలోనే ఒక లక్ష ఇండ్లు కట్టిస్తామన్నారు. అంటే పేదల సొంతింటి కలను రాజకీయంగా సొమ్ము చేసుకొని అసలు విషయం వచ్చేసరికి ఏ విధంగా జాప్యం జరుగుతున్నదో ప్రజలకు అర్థమవుతున్నది. పేదోళ్ల సొంతింటి కోసం కళ్లలో ఒత్తులు వేసుకొని చూస్తున్నారు. ముఖ్యమంత్రిగారు కూడా స్వయంగా సభలో చెప్పిన ప్రకారం తప్పనిసరిగా జి.హెచ్.ఎం.సి పరిధిలో పేదల కొరకు లక్ష ఇండ్లు కట్టిస్తామని చెప్పారు. ఇప్పటివరకు కేంద్రప్రభుత్వం సహాయం అందించడానికి సంసిద్ధతను వ్యక్తం చేసింది. కాబట్టి బడ్జెట్ కేటాయింపులు చేయకుండా వచ్చే సంవత్సరం ఇండ్ల నిర్మాణం పూర్తి చేస్తామని చెప్పడం ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలి.

స్థానిక సంస్థల నిధులకు సంబంధించి 14వ ఆర్థిక సంఘం సిఫార్సు మేరకు పంచాయతీలకే నేరుగా నిధులు అందాలి. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వచ్చే నిధులు మైనింగ్, సీవరేజ్, 73, 74 రాజ్యాంగ సవరణ ప్రకారం స్థానిక సంస్థలను పరిపుష్టం చేయాల్సింది పోయి కేంద్రప్రభుత్వం అందజేస్తున్న కరెంట్, నల్లా బిల్లులలో కూడా కోతలు విధిస్తుంటే పంచాయతీలలో సర్పంచులు కూడా పార్టీలకు అతీతంగా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రాష్ట్రంలో నిరంతర విద్యుత్ అందించడమనేది కేంద్రప్రభుత్వం చొరవ వల్లనే అనే విషయాన్ని మర్చిపోవద్దు. NTPC ద్వారా 4వేల మెగావాట్ల ప్లాంటు నిర్మాణం, యాదాద్రి, భద్రాద్రి ప్లాంటుకు రూ.24వేల కోట్ల రుణాన్ని అందజేయడంతోబాటు పర్యావరణ అనుమతుల మంజూరు విషయానికి సంబంధించి ముఖ్యమంత్రిగారు సభలో స్వయంగా చెప్పారు. గతంలో ఎక్కడా లేని విధంగా కేంద్ర పర్యావరణ శాఖామంత్రి ప్రకాష్ జయదేవ్‌కర్ గారు ఈ అనుమతులు రికార్డు సమయంలో మనకివ్వడం వలన మన రాష్ట్రానికి మేలు జరిగింది. ఉదయ్ పథకంలో చేరినందున డిస్కంల రుణభారాన్ని తగ్గించడం జరిగింది. అంతే కాకుండా రూ.4వేల కోట్లు సబ్‌స్టేషన్‌లు మరియు నూతన విద్యుత్ లైన్‌ల ఏర్పాటు కొరకు కేటాయించింది. ఉత్తర దక్షిణ గ్రిడ్‌ల అనుసంధానం చేయడం కోసం వార్థా, డిచ్‌పల్లి, శంకర్‌పల్లి లైన్ రూ.9వేల కోట్లతో వరూరా, వరంగల్ లైన్ నిర్మించాం, మహబూబ్‌నగర్‌లో వెయ్యి మెగావాట్లతో సోలార్ విద్యుత్ ప్లాంటును ఏర్పాటు చేయడం కూడా కేంద్రప్రభుత్వం చొరవ వల్లే అనే విషయాన్ని మర్చిపోకూడదు.

నేషనల్ హైవేలకు సంబంధించి రాష్ట్రం అడిగిందే తడవుగా 5,400 కిలోమీటర్లు మంజూరు చేశారంటే నేషనల్ యావరేజ్ కంటే కూడా తెలంగాణ రాష్ట్రం దానిని అధిగమించిందంటే గతంలో ఎన్నడూ లేని విధంగా రూ.43వేల కోట్లు కేంద్రప్రభుత్వ సహకారం అందిందనేది మర్చిపోకూడదు. దానికితోడు రీజినల్ రింగ్ రోడ్డులను కూడా జాతీయ రహదారిగా గుర్తించడానికి కేంద్రం సానుకూలంగా ఉన్నది.

పట్టణాభివృద్ధి కోసం కేంద్రమంత్రి వెంకయ్యానాయుడు గారు కూడా గ్రేటర్ వరంగల్‌కి రూ.300 కోట్లు, ఖమ్మం, రామగుండం, కరీంనగర్, నిజామాబాద్ కార్పోరేషన్‌లకు రూ.100 కోట్లు చొప్పున మొత్తం రూ.400 కోట్లను ప్రతిపాదించడం జరిగింది. అంతేకాకుండా తెలంగాణ అర్బనైజేషన్‌కి కూడా దోహదపడుతున్నందుకు కేంద్రప్రభుత్వ చొరవను మనం మర్చిపోకూడదు.

నిన్న నేను రామగుండం వెళ్లి సింగరేణి కార్మికుల సమస్యల గురించి తెలుసుకున్నాను. ఉద్యమ సమయంలో ఆనాడు కేసీఆర్ గారు తెలంగాణ ప్రజల బతుకులు ఎంత దారుణంగా ఉన్నాయంటే బొంబాయి, దుబాయ్, బొగ్గుబాయి చందనంగా మారిపోయిందని అన్నారు. మన రాష్ట్రం మనకు ఏర్పడితే వారి జీవితాల్లో వెలుగులు నింపుతానని చెప్పారు. ఈ రోజు ఆ భూగర్భ గనుల్లో వారి చెమటను

కూడా రక్తంగా మార్చి జాతి సంపదను సృష్టిస్తున్న నల్ల సూరీడుల యొక్క జీవితాలు ఎంత ధారుణంగా మారాయనేది చూశాను. రాష్ట్రం ఏర్పడి మూడు సంవత్సరాలైనప్పటికి వారి సమస్యలు మాత్రం పరిష్కారం కాలేదు. వారసత్వపు ఉద్యోగాల విషయంలో ఈ ప్రభుత్వం ఆదరా, బాదరాగా తీసుకున్న చర్యల వల్ల కోర్టు తప్పు పట్టే పరిస్థితిలో ఉన్నది.

ఓపెన్ కాస్ట్ మైనింగ్ వల్ల మొత్తం తెలంగాణ బొందలగడ్డగా మారిపోతుందని చెప్పారు. భూపాలపల్లి కూడా బొందలగడ్డగా మారిపోతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాబట్టి ఉద్యమ సమయంలో ఓపెన్‌కాస్ట్ మైనింగ్‌ను విభేదించి ఇప్పుడు లాభాల బాటలోకి సింగరేణి సంస్థను తీసుకెళ్లాలనే నెపంతో కొత్తగా 11 ఓపెన్‌కాస్ట్ మైనింగ్‌లను తీసుకొస్తామని చెప్పడం ఏ మాత్రం సమంజసం కాదు. సింగరేణి కార్మికులు నిజంగా తెలంగాణ రాష్ట్రసాధనలో వారు సింగరేణి సైరన్ మోగించి ఉద్యమానికి ఊపిరి పోశారు. అటువంటి కార్మికులు ప్రతి నిత్యం తల్లి గర్భంలోకి వెళ్లి బయటికొచ్చినట్లుగా సింగరేణి కార్మికులు భూగర్భంలోకి వెళ్లి ప్రాణాలతో బయటికొచ్చి వారి శ్రమను ఏ రకంగా జాతి సంపద కోసం ఉపయోగిస్తున్నారో మనందరికీ తెలుసు. కానీ వారసత్వపు ఉద్యోగాల విషయంలో ప్రభుత్వం అనేక నిబంధనలు పెట్టి అనారోగ్యం కారణంగా డిస్‌మిస్ అయిన కార్మికుల విషయంలో గానీ లేదంటే సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల విషయంలో గానీ సమస్యలను పరిష్కరించకపోవడం వలన కార్మికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆరు జిల్లాలకు చెందిన వేల సంఖ్యలో ఉన్న కార్మికులు తమ గోడును ప్రభుత్వానికి వినిపించమని చెప్పారు. కాబట్టి ప్రభుత్వం దీనిమీద సానుకూలంగా స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

సంక్షేమ పథకాల గురించి చాలా గొప్పగా చెప్పారు. ముఖ్య మంత్రిగారు చాలా సందర్భాలలో మాట్లాడుతున్నప్పుడు మన రాష్ట్రంలో 90 శాతం జనాభా వీకర్ సెక్షన్ స్టేట్, ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటీలతో కూడుకుని ఉన్నదని చెప్పి ప్రభుత్వం అయిదు సంవత్సరాలలో లక్షకోట్ల రూపాయలు ఖర్చు పెడతామని చెప్పింది. ఎస్.సిలకు మాత్రమే ప్రతి సంవత్సరం రూ.10వేల కోట్ల చొప్పున ఖర్చు పెడతామని చెప్పారు. బి.సిలకు ప్రతి సంవత్సరం రూ.5వేల కోట్ల చొప్పున ఖర్చు చెడతామని చెప్పారు. MBCకి కొత్తగా రూ.1000 కోట్లు ఖర్చు పెడతామని చెప్పారు. కానీ వాస్తవానికి గత మూడు సంవత్సరాల ప్రభుత్వ పనితీరు చూసినట్లైతే బి.సి వర్గాలలో ఏ మాత్రం కూడా ప్రభుత్వ చెప్పే దానిమీద నమ్మకం ఏర్పడటం లేదు.

**11.30 ఉ.** విశ్వాసం కలగడం లేదు. మూడు సంవత్సరాల తరువాత మనము గుర్తుకు వచ్చామనే భావన వారిలో ఉంది. మూడు సంవత్సరాలు మీరు చెప్పినదానికి భిన్నంగా వ్యవహరించి, ఇప్పుడు మాత్రం మీరు ఎనలేని ప్రేమను ఒలకబోస్తున్నారని ప్రజలు భావిస్తున్నారు. ఈ రోజు మీరు కొత్తగా బిసి వర్గాల్లో ఉన్నత జీవన ప్రమాణాలు, ఉన్నత విద్య, ఉద్యోగాలు కల్పించడానికి వాళ్లను సైతం అభివృద్ధిలో భాగస్వామ్యం చేయడానికి తగు చర్యలు తీసుకోవాలి. ఈ మూడు సంవత్సరాల కాలంలో కుల వృత్తులపై ఆధారపడిన గీత కార్మికులకు సొసైటీల పేరుపై నిర్దిష్టంగా ఐదు ఎకరాల భూమి ఇస్తేనే గాని వారు తాటి చెట్లను పెంచుకునే వీలుంటుంది, వనాలు పెరిగితే కల్లు దొరికే పరిస్థితి ఉంటుంది. ఈ రోజు ఏ ఒక్క సొసైటీకైనా ఐదెకరాల భూమిని ఇచ్చారా అని ఆర్థిక శాఖ మంత్రిగారిని అడుగుతున్నాను.

బర్రెలు, గొర్రెలు ఇచ్చి భూములు ఇవ్వకుండా, ఆయా కులవృత్తులు ఆధునికమైన పద్ధతుల్లో రాణించే విధంగా చర్యలు తీసుకోకుండా, ఎమ్‌బిసి అనే అంశాన్ని తెర మీదకి తీసుకువచ్చినప్పుడు గౌరవ ప్రతిపక్షనాయకులు ఎమ్‌బిసిలు ఎవరని అడిగితే మీరు ఎగతాళిగా మాట్లాడారు. తమిళనాడు ప్రభుత్వం బిసి, ఎమ్‌బిసి, డీనోటిఫైడ్ ట్రైబ్స్‌గా మూడు వర్గాలుగా విభజించింది. రాష్ట్రప్రభుత్వ ఆలోచన ఏమిటి, బీసిల్లో ఇప్పటికే ఎ,బి,సి,డి,లు ఉండగా బి.సి.(ఇ) వారిని అందులో కలపడం జరిగింది. మీరు ఎ,బి,సి ల నుంచి అదనంగా తీసి ఎమ్‌బిసిలను చేస్తారా. ఈరోజు సంచార జాతుల జీవితాలు దుర్భరంగా ఉన్నాయి. వాళ్ల వృత్తికి సంబంధించి ఈ మూడు సంవత్సరాల్లో ఎటువంటి ప్రణాళికలు రచించలేదు.

సంచార జాతులకు గత బడ్జెట్‌లో రూ.5 కోట్లు కేటాయించినప్పటికీ ఒక్కరూపాయి కూడా ఖర్చు పెట్టకుండా, వచ్చే సంవత్సరం వారి కోసం వెయ్యి కోట్లను ఖర్చు పెడతామంటే ఏవిధంగా నమ్మశక్యం అవుతుంది. 2015-16వ సంవత్సరంలో ఎస్సీ కార్పొరేషన్‌కు ఆర్థికసహాయం కోసమై, 1,11,000 మంది లబ్ధిదారులు ధరఖాస్తులు చేసుకోగా 13,000 మందిని మాత్రమే గుర్తించడం జరిగింది. వారికి ప్రభుత్వం రూ. 450 కోట్లు చెల్లించాల్సి ఉండగా కేవలం రూ.150 కోట్లే చెల్లించింది. ఎస్టీలు 7,500 మంది ధరఖాస్తులు చేసుకోగా 4,000 మంది లబ్ధిదారులనే గుర్తించి, వారికి చెల్లించాల్సిన రూ.60 కోట్లకు గాను ప్రభుత్వం రూ.40 కోట్లు మాత్రమే చెల్లించడం జరిగింది. 2014-15వ సంవత్సరంలో బిసి కార్పొరేషన్ 1,50,000 మంది ధరఖాస్తు చేసుకోగా 12,000 మంది లబ్ధిదారులను మాత్రమే మీరు గుర్తించారు. ఆ 12,000 మందికి చెల్లించాల్సిన రూ. 1,230

కోట్లకు గాను కేవలం రూ. 60 కోట్లు మాత్రమే చెల్లించి, ఈ రోజు వారికి వెయ్యి కోట్ల పెడుతామంటే ఏవిధంగా నమ్మాలి. 2015-16వ సంవత్సరంలో 1,32,000 దరఖాస్తుదారులకుగాను మీరు 14,000 మందిని గుర్తించి

**మిస్టర్ స్పీకర్:–** ఐదు నిమిషాల్లో పూర్తి చేయండి,

**డా. కె. లక్ష్మణ్:–** అధ్యక్షా, నేను సబ్జెక్ట్ గురించే మాట్లాడుతున్నాను. రూ.1,325 కోట్లు చెల్లించడానికి గాను ఆర్థికమంత్రి గారు రూ.30 కోట్లను మాత్రమే చెల్లించారు. బీసిల అభ్యున్నతి, బిసిల జీవితాల్లో వెలుగులు నింపుతామనే మాటలకు చేతలకు పొంతనలేని వ్యవహారం కొనసాగుతుందని, ఇది ఏవిధంగా సాధ్యమని అడుగుతున్నాను. ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనారిటి కార్పొరేషన్‌లకు 2014-15, 2015-16, సంవత్సరాల్లో ప్రభుత్వం రూ.2700 కోట్ల రూపాయలు కేటాయించి కేవలం రూ. 700 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు చేశారు, ఇది పేదల సంక్షేమం, బడుగుల జీవితాల్లో వెలుగులు నింపుతామనే విషయాన్ని ఒకసారి ఆలోచించాలని కోరుతున్నాను. బిసి కమిషన్ ద్వారా ఎమ్‌బిసిల కుటుంబ స్థితిగతులను, సోషియో ఎకనామిక్ కండిషన్స్‌ను ఎప్పటిలోపు గుర్తిసారు. ఏవిధంగా వారికి వెయ్యి కోట్లను ఖర్చు చేస్తారు. క్లారిఫికేషన్స్ పేరుపై బిసి ఎ-7 శాతం, బిసి బి-10 శాతం , బిసి సి-1 శాతం, బిసి డి ఎవరికివారికి ఈ విధంగా రిజర్వేషన్స్ ఉన్నప్పుడు ఎమ్‌బిసిలకు ఎంత రిజర్వేషన్స్ ప్రకటిస్తారు, సంచార జాతులను పూర్తిగా ఎత్తివేస్తారా? కులవృత్తులపై ఆధారపడిన వాళ్లకు ఫెడరేషన్‌లు ప్రకటించారు. ఫెడరేషన్స్ అస్తిత్వాన్ని పూర్తిగా ఎత్తివేస్తారా అని మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్‌లో బడ్జెట్ దారి మళ్లుతోందని, గతంలో కుల సంఘాలు, అన్ని విపక్షాలు ఉద్యమం చేసి, ఒక ..

(మైక్ కట్ చేయబడింది)

**శ్రీ ఈటల రాజేందర్:–** అధ్యక్షా, క్లారిఫై చేయడానికే నేను మధ్యలో మైక్ అడిగాను. ఎమ్‌బిసిల విషయంలో వాళ్ల వాళ్ల కులాలు ఏ రిజర్వేషన్లలో ఉన్నాయో వాటిల్లోనే ఉండనీయండి, మనం వాళ్ల రిజర్వేషన్లలోకి పోవడానికి ఎమ్‌బిసిలు అని చెప్పలేదు. ఏ కులాలైతే ఇప్పటివరకు అభివృద్ధికి నోచుకోకుండా సంచార జాతులుగా జీవిస్తున్నారో, ఆ సంచార జాతులకు కొంచం ఆర్థిక వెసలు బాటు కల్పించాలనే ఉద్దేశంతో మాత్రమే చేస్తున్నాము. విశ్వకర్మ, గీత, నాయి బ్రహ్మణ, రజక, భట్రాజు ఫెడరేషన్‌వాళ్లకూడా, బిసిల బడ్జెట్‌లో గతంలో రూ.2300 కోట్లు కేటాయిస్తే ప్రస్తుతం రూ.5000 కోట్లకు పై చిలుకు కేటాయించి ఉన్నందున ఆ కార్పొరేషన్లకు ఏస్కీములు డిజైన్ చేస్తామో, ఏ ప్లాన్స్‌ని తీసుకువస్తామనే వాటిని వారితో చర్చించుకొని అలకేషన్ చేసుకునే ఆస్కారం ఉంది తప్ప మీరు ఎమ్‌బిసిలకు కమిషన్ వేసి, ఎమ్‌బిసిల రిజర్వేషన్ అనే అంత డీప్‌గా లేదు. ఇది కేవలం ఆర్థికపరమైన వెసలుబాటు కోసం మాత్రమే సంచార జాతులకై వెయ్యి కోట్ల రూపాయలు అందాజగా కేటాయించుకుంటున్నామని చెబుతున్నాము.

**డా. కె. లక్ష్మణ్ :–** అధ్యక్షా, చాలా డీప్‌గా వెళ్లాలని నేను ఆర్థిక మంత్రి గారిని కోరుతున్నాను. రాజ్యాంగ విరుద్ధంగా 12 శాతం రిజర్వేషన్స్‌ని తీసుకువస్తామంటున్నారు. కానీ, స్థానిక సంస్థల్లో 44 శాతం రిజర్వేషన్లను ఇవ్వాలని 30 సంవత్సరాల క్రితం మురళీధర్ కమిషన్ సిఫార్సు చేసింది. తెలంగాణ రాష్ట్రంలో 54 శాతం బీసి ల జనాభ ఉన్నప్పటికి బీసిల రిజర్వేషన్లను పెంచుతామనే మనసు రాకపోవడాన్ని బిసి వర్గాలు ప్రశ్నిస్తున్నాయి. సంచార జాతుల్లో 36 కులాలు ఉన్నాయి, వీరికి అదనంగా ఎంతమందిని మీరు సంచార జాతుల్లో చేర్చుతారనే విషయాన్ని స్పష్టం చేయండి. ఈ రకమైన గణంకాలతో బిసిలు సంతృప్తి చెందరు, వారికి కావాల్సిన విధంగా, వారి జీవన ప్రమాణాలు పెరగాలి, రాజ్యాధికారంలో వారికి వాటా కావాల్సిన అవసరం ఉన్నది. ఆ దిశగా అడుగులు వేయండి. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు పెంచుతామనే మాట మీరు ప్రస్తావించండి, అటువంటి చర్యలు తీసుకోకుండా ఆషామాషీగా మూడు సంవత్సరాల తరువాత వెయ్యి కోట్లు ఇచ్చామంటే అది ఏరకంగా సాధ్యమనే విషయాన్ని తెలియజేయండి. మీరు గత బడ్జెట్ గణాంకాల ఆధారంగా, ఎంత ఖర్చు పెట్టామనే విషయాలను చెప్పడం జరిగింది. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు మళ్లుతున్నాయి, గత ప్రభుత్వాలు నిధులను దారిమళ్లించాయని సబ్‌ప్లాన్ చట్టం వచ్చిన ఐదు సంవత్సరాల తరువాత కూడా మనం రూల్స్‌ఫ్రేమ్ చేయకపోవడం వల్ల

మిస్టర్ స్పీకర్: రెండు, మూడు నిమిషాల్లో పూర్తి చేయండి.

**డా. కె. లక్ష్మణ్:–** అధ్యక్షా, మన రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన బిల్లును నేను స్వాగతిస్తున్నాను. అందులోనూ లోపాలు, లొసగులు ఉన్నాయి. గత ప్రభుత్వం చేసిన ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌లోని లొసగులను మార్చి, పూర్తిగా వారికి న్యాయం చేద్దామని ముఖ్యమంత్రి గారు చెప్పారు. కానీ, జనరల్‌స్కీములను కూడా అందులో పెట్టారు, వీటి వల్ల ఎస్సీలకు మరియు ఎస్టీలకు న్యాయం జరగదు. ప్రత్యేకమైన డెవలప్‌మెంట్ యాక్టివిటీస్ ప్రోగ్రామ్స్‌ని వేటిని తీసుకుంటారనే విషయాన్ని తెలియజేయాలని కోరుతున్నాను. ప్రత్యేకమైన విద్య,

ఉపాధి కార్యక్రమాలతో వస్తే గానీ, అభివృద్ధి సాధ్యం కాదు. మిగిలిపోయిన బడ్జెట్ క్యారీఫార్వర్డ్ అనే మాట రాకుండా, నిర్దిష్టంగా ఆ సంవత్సరంలో ఖర్చు చేయకపోతే, ఏరకమైన శిక్షను అమలు చేస్తారనే విషయాన్ని తెలియజేయండి. మిగిలిపోయిన బడ్జెట్‌ని వచ్చే సంవత్సరం ఖర్చు పెట్టే వెసులుబాటు కల్పించడమంటే అక్కడ మోసులుబాటు కల్పించినట్లే అవుతుంది. సోషల్‌వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌లో ఇన్‌చార్జ్ సెక్రటరి, ఇన్ ఛార్జీ ప్రిన్సిపల్ సెక్రటరి, ఇన్‌చార్జ్ డైరెక్టర్, ఇన్‌ఛార్జ్ మినిస్టర్ ఈరకంగా పూర్తి స్థాయిలో వాళ్ల అడ్మినిస్ట్రేషన్‌లో మార్పులు తీసుకువచ్చి రూల్స్ మరియు టైమ్ ఫ్రేమ్ చేయండి. చట్టం రక్షణ కల్పిస్తుందనే విషయం అమలులో ఉన్న విషయం తెలియజేయండి. ఇది మంచి బిల్లైనప్పటికీ ఇంకా అందులో ఉన్న లొసుగులను సరిదిద్దాలని కోరుతున్నాను.

ప్రభుత్వం మద్యం ద్వారా ఆదాయ వనరులు సమకూర్చుకునే విషయం ప్రజలను కలవర పరుస్తోంది. మొదటి సంవత్సరంలో మద్యం ద్వారా రూ.11,000 కోట్ల ఆదాయం, రెండో సంవత్సరంలో రూ. 14,000 కోట్లు, మొన్న రూ.16,000 కోట్లు, వచ్చే సంవత్సరం రూ.19, 000 కోట్ల ఆదాయం అంటున్నారు. మద్యం సేవించడం వల్ల తెలంగాణలో దారితీస్తున్న అనర్థాలను గమనించాలి, ఎవరైతే యువకులు త్రాగుబోతులుగా మారుతున్నారో, మద్యానికి బానిసలౌతున్నారో ఆ రమ్య తల్లి కడుపుకోతని భరించలేము. ఈరకమైన అనేక సంఘటనలు హైదరాబాద్‌లో చోటు చేసుకుంటున్నాయి. గోల్డెన్ అవర్స్, హ్యాపి అవర్స్, రెండు సీసాల కు సీసా ఉచితం అనే ప్రకటనల ద్వారా తెలంగాణను ఏ దిశగా తీసుకుపోతున్నారు మద్యాన్ని ఆదాయ వనరుగా చూడటానికి స్వస్తి పలికి, వెంటనే దానిని అరికట్టాలని, బెల్ట్ షాప్‌లపై కఠినంగా వ్యవహరించాలని కోరుతున్నాము. ఐటి విషయంలో ఐటి జోష్‌అనే శీర్షికను మనం చూశాము. వాస్తవంగా గండిపేట, కిస్మత్‌పురలో ఐటిపార్కులు ఏర్పడుతాయని మనం ఆశించినప్పటికీ వాటి భూ సేకరణ కార్యక్రమం పూర్తి కాలేదు.

**11.40 & 11.50 ఉ.** ముఖ్యంగా ఈ రోజు ప్రభుత్వం వచ్చిన తరువాత ఎన్ని ఐ.టి. కంపెనీలు హైదరాబాదుకు వచ్చాయి, ఎన్ని ఉద్యోగాలు ప్రకటించారనే విషయం కూడా స్పష్టంగా చెప్పాలి. ఐ.టి. రంగం దేశంలో అగ్రగామిగా ఉందని చెప్పిన విషయంలో ఒకస్పష్టత రావాల్సి ఉంది. ఈరోజు నిరుద్యోగులు చాలా అసంతృప్తితో ఉన్నారు. వాళ్లందరూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికి కూడా డి.ఎస్.సి. విషయమై మంత్రి గారిని అడిగితే, మేము గురుకుల పాఠశాలల పేరు మీద భర్తీ చేస్తున్నామని మంత్రి గారు చెప్పారు. మూడు సంవత్సరాలుగా డి.ఎస్.సి. నిర్వహించలేదు. మొన్న నిర్వహించిన గ్రూప్–1, గ్రూప్–2 పరీక్షా ఫలితాలు రాకపోవడం, ఆ నిర్వహణలో కొన్ని తప్పులు జరగడం వల్ల యువకులు చాలా ఇబ్బంది పడుతున్నారు. పాలమూరు, రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో మొత్తం 18 ప్యాకేజీల్లో సింగిల్ టెండర్ మీద పనులు అలాట్ చేసి ఏ రకంగా టెండర్ల బిడ్స్ పరిశీలిస్తే పారదర్శకతతో కూడిన అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అతి భారీ వ్యయంతో కూడిన టెండర్లను గ్లోబల్ టెండర్లు పిలవకుండా అర్హత లేని కాంట్రాక్టర్లకు అర్హత కల్పించే విధంగా విధి విధానాలను రూపొందించిన అపవాదు ప్రభుత్వం మీద ఉంది. కాబట్టి, ఇది సర్వత్రా చర్చనీయాంశం అయ్యింది. ప్రభుత్వం పారదర్శకంగా ఒక కమిటీని వేసినట్లైతే వాస్తవాలు మీకూ తెలుస్తాయి.

దాదాపు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పని చేసే సెకెండ్ ఎ.ఎన్.ఎమ్.లు అందరూ అభద్రతతో ఉన్నారు. రిజర్వేషన్ ప్రక్రియతో వాళ్లు నియమితులైనప్పటికీ వాళ్లను ఇప్పటి వరకూ రెగ్యులరైజ్ చేయలేదు. రామగుండం వెళ్లినప్పుడు ప్రాపర్టీ ట్యాక్స్ పేరు మీద అనాథరైజ్డ్ కన్‌స్ట్రక్షన్ పేరు మీద కొన్ని వేల రూపాయలు బలవంతంగా పన్నులు వసూలు చేస్తున్నారు. ఈ విధంగా అక్కడి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.

గత సంవత్సరానికి చెందిన ఫీజు రీ–ఇంబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించకుండా, ఈ సంవత్సర ఫీజు రీ–ఇంబర్స్‌మెంటును బడ్జెట్‌లో పొందుపరచకుండా ఉన్నత విద్యకు పేద వర్గాలను దూరం చేసినట్లు అవుతుంది కాబట్టి, ఈ విషయమై ప్రభుత్వం అంచనాలను సవరించాల్సి ఉంది.

మహదేవ్‌పూర్ వన్య ప్రాణులకు సంబంధించి అసలు బాధ్యులు ఎవరో గుర్తించి అసలు దోషులు ఎవరో వెలికి తీయించాలి. ఏ మాత్రం దాపరికం లేకుండా వారి మీద ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

ముఖ్యంగా ఈ డిమాండ్ సందర్భంగా జర్నలిస్టులకు సంబంధించిన అంశాలు గాని, ప్రభుత్వ టీచర్లకు సంబంధించిన 10వ పి.ఆర్.సి. బకాయిల విషయంలో గానీ, గతంలో అడ్వకేట్ల విషయంలో ప్రకటించిన అంశాల విషయంలో మీరు చెప్పేదానికి చేసే దానికి పూర్తిగా తేడా ఉంది. కాబట్టి, దయ చేసి ఈ డిమాండ్ సందర్భంగా వ్యవసాయ రంగాన్ని గురించి గాని, ప్రాజెక్టుల విషయంలో ఉన్న అనుమానాలను తొలగించి, ఫీజు రీ–ఇంబర్స్‌మెంట్ బకాయిలను బడ్జెట్‌లో పొందుపరచడం గాని, విద్యా వైద్య రంగాలకు కావాల్సిన

మొత్తం గురించి సవరణలతో కూడిన బడ్జెట్‌ను రూపొందించే విధంగా ఉంటే భారతీయ జనతా పార్టీ అప్రాప్రియేషన్ బిల్లును సమర్థించే అవకాశం ఉంటుంది. లేదంటే మీరు పెట్టిన బడ్జెట్ ఏమాత్రం అంగీకారం, ఆమోదయోగ్యం కాదు. ఉన్న ఆదాయ వనరులకు అనుగుణంగా బడ్జెట్‌ను సవరించుకుని ఆయా వర్గాలకు, శాఖలకు రూపొందించిన వాటి విషయంలో సవరణలు తీసుకు రావాల్సిందిగా భారతీయ జనతా పార్టీ తరఫున కోరుతూ, ఈ అప్రాప్రియేషన్ బిల్లును సవరణలతో ముందుకు తీసుకురావాల్సిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

**SRI AKBARUDDIN OWAISI (Chandrayanagutta):-** Hon’ble Speaker Sir, I take the opportunity to speak on Appropriation Bill, 2017 relating to Supplementary Estimates for the current financial year 2016-17 and the Budget Estimates for the next financial year 2017-18.

Sir, before I go into the details of the Appropriation Bill for 2017-18, I would like to congratulate the Hon’ble Chair and the Government for taking up a full-fledged and thorough discussion on all the Demands. I think that it is a very big achievement for strengthening the democracy. At the same time, I had been requesting the Government from years together, i.e., right from the then Andhra Pradesh Government and even the present Telangana Government to table the C. & A.G., Reports atleast a day before the passing of Appropriation Bill so that it would bring in a more healthy debate and a discussion on all the subjects and also on the findings of the Comptroller & Auditor General. I hope that the Government would make note of this and also the Hon’ble Chair will also make note of this and atleast from next year onwards the Government will table the C & A.G. Report one or two days before the passing of Appropriation Bill so that all the Members can go through it and see what exactly has been happening on the State finances.

Sir, the Hon’ble Finance Minister Saab came up with the Supplementary Estimates of Rs. 41,235 crores for the current financial year of 2016-17. This is the highest ever Supplementary Estimates of our state. Even the combined State of Andhra Pradesh did not submit such a huge amount of Supplementary Estimates to the Legislature. If we add the Supplementary Estimates to the financial year‘s budget estimates of Rs.1,13,416 crores, we get a total projected expenditure of Rs.1,71,651 crores. However, while presenting the budget for 2017-18, the Finance Minister has come up with the Revised Estimates of Rs.1,12,191 crores for the year 2016-17. If the Supplementary Estimates are added to the Revised Estimates, we will get Rs.1,53,426 crores for the year 2016-17. When the Finance Minister Saab has indicated a short fall of Rs.18,225 crores in the Revised Estimates relating to the Budget Estimates of 2016-17, I wonder as to how he has come up with such a huge massive outlay of Supplementary Estimates. This is the question, which needs to be answered.

Sir, the next year Budget Estimate has been pegged at Rs.1,49,646 crores. I know that the Government cannot spend beyond what is actually authorized by the Legislature by way of Appropriation Bill. It is not possible to go for reappropriation without the express approval of the Legislature stating that the Government has to make additional allocations for various heads of accounts. The Supplementary Estimates are prepared even while there is shortfall in budgeted expenditure under some heads of accounts. Normally, there is no variation between budget estimates and the revised estimates. The Supplementary Estimates represent a moderate increase over the budget allocations. However, during the year 2016-17 the Government has placed a massive Supplementary Estimates of Rs.41,235 crores. The major allocations under the Supplementary Estimates include Rs.9338 crores for Energy, nearly Rs.6000 crores for Major and Medium Irrigation, Rs.4080 crores for Municipal Administration, Rs.3781 crores of Panchayat Raj and Rs.2700 crores for Rural Development. Similarly, the Supplementary Estimates amounting to Rs.1000 crores to Rs. 2200 crores School have been made for Education Medical & Health, Roads & Building, Social Welfare, Backward Classes and Housing.

Incidentally, for all these demands, the Finance Minister Saab has reduced the allocations substantially in the Revised Estimates compared to the Budget Estimates of 2016-17. But there seems to be a pattern in Budget presentation by Eatala Rajender Saab since 2014-15. Sir, we are aware that the Budget Estimate was Rs.1,00,638 crores and the Supplementary Estimates was Rs.5,355 crores during the year 2014-15. The total estimate came to Rs.1,05,993 crores. Sir as per C. & A.G., Report for the year 2014-15, the actual expenditure works out to Rs.62,473 crores for the ten months period covered by the budget for that year and the shortfall was as much as Rs.43,520

crores at 41% of overall of allocation i.e.,. Budget plus Supplementary Estimates.

Hon'ble Speaker Sir, during the financial year 2015-16 the Budget Estimate was Rs.1,15,689 crores and the Finance Minister Saab had presented the Supplementary Estimates of Rs.22,740 crores in that year. If we add the Budget Estimate and Supplementary Estimates it will come to Rs.1,38,429 crores during 2015-16. The Revised Estimates placed the expenditure at Rs.1,00,062 crores. If we add up the Supplementary Estimates along with the Revised Estimates, we get a figure of Rs.1,22,802 crores for 2015-16. However, as per the C. & A.G. Report, the actual expenditure in 2015-16 was only Rs.97,923 crores. Sir, the shortfall of Rs.40,506 crores or 29% of overall allocations i.e., Budget plus Supplementary Estimates. In the next few days the Finance Minister Saab would have the provisional figures to know the extent of shortfall in Revised Estimates of financial year 2016-17.

Prima facie there is a huge shortfall in states own revenue and the actual receipts of the four major revenue earning departments i.e., Commercial Taxes, State Excise, Stamps & Registrations and Transport. These four major revenue earning departments could not reach the high targets in each of these financial years i.e., from 2014-15 to 2016-17. For instance, during the current year 2016-17 the revenue target of Rs.42,115 was set for Commercial Taxes Department but the actual collections was only Rs.31,323 crores till the end of February;, 2017. Sir the revenue under State Excise was Rs.3271 crores till the end of Jan, 2017 as against the annual target of Rs.4543 crores. Sir, the revenue receipts under Stamps & Registrations Department was Rs. 2,936 crores till the end of January, 2017 as against the annual target Rs.4,292 crores. The revenue receipts of Transport Department were Rs.2,445 crores till the end of February, 2017 as against the annual target of Rs.3000 crores.

Similarly, the actual non-tax revenues are also far below. The targets projected in the Budget Estimates for the successive years which includes 2016-17. Adding to the states resources, there is a huge shortfall in the projected share of central taxes and central Grants-in-Aid to the state in successive state budgets. Sir, in short we have been getting far less than what we have projected towards central transfer to the state since 2014-15. As against the projected central transfer of Rs.31,470 crores the actual receipts works out to only Rs.15,302 crores during the year 2014-15. Similarly, as against the projected central transfer of Rs.25,223 crores the actual receipts amount to Rs.21,745 crores during the year 2015-16. During the financial year, 2016-17 the Revised Estimates is Rs.28,231 crores as against the Budget Estimates of Rs.28,512 crores.

We may miss the revised figures as well since the Central Government is yet to release funds for various central schemes in the state including Rs.3,100 crores for the Grant anticipated towards special package and additional central assistance.

There are numerous causes for the shortfall in revenues both tax and non-tax and the revenue and capital expenditure during the last three budgets. The tax revenues are not growing at the anticipated rate because the targets are very ambitious and beyond the reach of the departments concerned. The non-tax revenues have also witnessed a huge shortfall because the mining and other sectors are not yielding the anticipated collections. More over, the major shortfall under non-tax revenues is due to non-realization of huge targets for revenue from the sale and auction of Government lands. The Government has set a target of Rs.6500 crores in 2014-15 and Rs.13500 crores in 2015-16 for the regularization and sale of Government lands. The target for 2016-17 is Rs.10900 crores from the sale of Government lands. And the total projected revenue from this comes to Rs.30,900 crores during the last three financial years. But in reality, the receipts have been only a fraction of this figure. As against the projected figures, the actual realization from the sale of Government lands was only Rs.9-00 crores during the year 2014-15 and Rs.583 crores in 2015-16. Sir, I am quoting these figures from the C. & A.G. Report. What is the target and what are we achieving? The Revised Estimates for 2016-17 is RS.2000 crores from the sale of Government lands the actual receipts is far less in 2016-17 too.

**11.55 ఉ.**

But the actual receipts may be far less in 2016-17. Curiously in the Next Year Budget, the Hon'ble Finance Minister seems to have given up the hope of Sale of Lands and he has not budgeted even for a single rupee from this source. However, the Hon'ble Chief Minister has displayed optimism by projecting Revenue of Rs.11,800.00 crores from Central Government Grants and Special Package Central Assistance. This is really to compensate for the shortfall in Revenue from the Sale of Lands.

Speaker Sir, I have been drawing the attention of the Hon'ble Chief Minister to the need of revival of District Development Review Committees. In the erstwhile State of Andhra Pradesh, there were District Development Review Committees in 10 districts of Telangana including Hyderabad. This provided a Forum to the Elected Representatives viz., MPs and MLAs to review developmental activities and seek redressal of grievances of their Constituencies. The District Development Review Committees after formation of Telangana State have become defunct. The Hon'ble Chief Minister has promised that District Planning Committees would be formed with the Elected Representatives and Officials. This Assurance has not been fulfilled so far. The reason said for delay in constitution of District Planning Committees was due to the exercise of re-organization of Districts in Telangana State.

اب جبکہ نئے اضلاع بن چکے ہیں تو میں حکومت سے مطالبہ کروں گا کہ یہ DDRCs جو defunct ہو گئے ہیں ان کو زندہ رکھیے تا کہ ہم سارے اراکین بیٹھ کر عوامی مسائل کو پیش کریں اور پھر صاحب جیسا کہ آپ جانتے ہیں کہ وقت سے پہلے گرمی کا موسم آ چکا ہے اور کافی گرمی ہو رہی ہے۔۔۔۔

State is already witnessing severe summer condition even before the peak summer months of April and May. The temperature has already touched 40 degrees in Hyderabad and even higher in other parts of the State. April and May are likely to be much harsher in different parts of the State crossing 45 degrees.

I may recall that the Hyderabad High Court on March 29th of last year asked both the Governments of Telangana and the residuary State of Andhra Pradesh to take immediate steps to implement the Action Plan prepared to prevent deaths due to heat wave conditions in Summer. Telangana Government informed the Hon'ble High Court that it has taken steps to supply drinking water, ORS sachets in different places and also to arrange free Emergency Cell to the people affected due to any heat wave. Accordingly, the State formed 3 Committees with Principal Secretaries of various Departments during pre-summer and post-summer to protect the people from the impact of any heat wave conditions during the last year. I request the Government to constitute these Committees now also with the Principal Secretaries and take up all steps to mitigate the impact of scorching summer to prevent deaths due to heat wave conditions. In the case of any death, I request the Government to pay ex-gratia to the victims under 'Apadbhandu' Scheme.

I would also like to bring to the notice of the Government that that even in summer months, sales of some Indian Liquor shoot up in the State and bring a lot of Revenue to the Government Corporations. It is ironical that the Excise Department is the second largest Revenue Department in the State after Commercial Taxes Department.

صاحب، میں آپ کے ذریعہ حکومت سے مطالبہ کروں گا کہ شراب پر پابندی عائد کی جائے۔ آج ریاست تلنگانہ اور آندھرا پردیش سب سے آگے ہو چکے ہیں شراب کے فروخت میں اور شراب کی وجہ سے جو پیسے ملتے ہیں۔

The Turnover of Telangana State Beverage Corporation rose to Rs.10,880— crore in 2014-15 and further rose to Rs.12,705.00 crore in 2015-16. The figure may now further rise as the Corporation has already got Rs.11,735.00 crores in the Current Year upto the end of January, 2017.

This is causing nuisance on road lines and by-lanes adjacent to the liquor shops in Hyderabad.

صاحب ہم بار بار گزارش کرتے گئے کہ عبادت گاہوں کے قریب، مساجد کے قریب، مندر کے قریب، گرجا گھروں کے قریب اور اسکولس کے قریب شراب خانوں کی اجازت نہیں دی جا رہی ہے۔ لیکن آج ہم دیکھتے ہیں کہ شہر حیدرآباد میں چوطرف شراب کی دکانیں کھل رہی ہیں اور بڑی بڑی عالی شان شراب کی دکانیں کھل رہی ہیں۔ بنجارہ ہلس اور جوبلی ہلس میں تو ہم دیکھتے ہیں کہ بڑے بڑے شراب خانے کھل رہے ہیں، pubs کھل رہے ہیں، شراب بیچنے کی دکانیں کھل رہی ہیں، تو اس پر حکومت کو چاہئے کہ۔۔۔۔

I request the Government to take up some effective campaign to wean away people from consuming liquor.

Coming to the Commercial Taxes Department, the Commercial Taxes Department brings bulk revenue to the State Government. It constitutes over 2/3rds of our total taxes Revenue of Telangana. The taxes collected are under VAT, Central Excise Sales Tax, Entertainment Tax, Betting Tax, Luxury Tax and Rural Cess. Every year the Government is raising the target to Commercial Taxes Department by Rs.10,000.00 crores. I would like to request the Hon'ble Finance Minister to assure that there will not be any post Budget hikes in these taxes. This is very important. Already VAT on Petrol and Diesel in Telangana is the highest among other States in the Country. I would suggest that in stead of raising the tax, the Government should focus on checking evasion of tax and under-assessment by dealers and bring the Dealers who have not registered themselves with Commercial Tax Department under tax net.

Sir, all the States in the Country are going to GST from 1st April this year. The Hon'ble Finance Minister has indicated in his Budget Speech of 2017-18 that there are some uncertainties with regard to Revenue implications of the proposed introduction of GST from July, 2017. We are told that the Central Government assured to compensate the States for any shortfall in taxes because of implementation of GST. I request the Government to tell us the preparedness for the State for switching over to GST from 1st July as also the steps taken to sensitize all the stake-holders of GST.

As regards the Urban Local Bodies, I have repeatedly been raising the issue that the State Government should give share to the Local Bodies in State Taxes as provided on the recommendation of the Finance Commission.

صاحب! میں نے بہت سی مثالیں دی تھیں اپنی بجٹ کی تقریر میں بھی کہ کس طریقہ سے GHMC کو ان کا share نہیں دیا جا رہا ہے۔ Commercial Tax Department کی جانب سے ان کو Professional Tax کا حصہ نہیں دیا جا رہا ہے۔ RTA کار رجسٹریشن کے بعد روڈ ٹیکس collect کرتی ہے۔ اس روڈ ٹیکس میں سے کچھ حصہ GHMC کو دینا چاہئے۔

Road Maintenance is with GHMC, but the Road Tax is being collected by RTA Department.

صاحب! میں آپ کے ذریعہ کہوں گا کہ۔۔۔

This is totally unfair and GHMC should be given its due share of Professional Tax and also other taxes due to it.

**12.05**
**మ.**

صاحب! یہ دو بیڈروم کے فلیٹس کے بارے میں بار بار مطالبہ ہوتا رہا اور ہم مطالبہ کرتے رہے کہ اس کے لئے جلدی اقدامات کریں۔ بلدی الیکشن ہو کر ایک سال کا عرصہ گزر چکا۔ عوام جن کے پاس چھت نہیں ہے، امید و توقع وابستہ کی ہوئی ہے کہ ان کو دو بیڈروم کے گھر ملیں گے۔ لیکن اسپیکر صاحب! میں آپ کے ذریعہ کہنا چاہتا ہوں کہ شہر حیدرآباد میں میری constituency چندرائن گٹہ جو سابق میں constituency تھی جہاں پر ہم نے آج سے پانچ برس پہلے تقریباً سات ہزار گھر بنائے تھے۔ گھر بن چکے ہیں لیکن گھر بننے کے بعد آج تک بھی وہ گھر خالی ہیں، ان کو الاٹ نہیں کیا جا رہا ہے۔ شہر حیدرآباد کے جتنے بھی مقیم ہیں یا جتنے بھی widening کے لئے ہٹائے جاتے ہیں، ان سب کو لا کر وہاں پر ڈالا جا رہا ہے۔ ہم نے ان زمینات کی حفاظت کی، منظور کروایا، گھر بنایا، لیکن وہاں پر پرانے شہر اور میری constituency کے لوگوں کو گھر نہیں دئے جاتے ہیں۔ میں امید کرتا ہوں اور یہ ضرور کہنا چاہتا ہوں کہ۔۔۔۔

GHMC has 22.87 lakh people living in 1,472 notified slums according to 2011 census. Out of the 20 lakh households in GHMC area, 5 lakh households are living in slum areas.

خوشی بہت ہے، اور وہ امید کر رہے ہیں کہ ان کو کوئی گھر ملے گا۔ Quli Qutub Shah Urban Development Authority کے بارے میں میں یہ کہنا چاہتا ہوں کہ وہ بنائی گئی تھی پرانے شہر کی ترقی کے لئے لیکن اس کو کچھ پیسہ نہیں دیا گیا ہے۔ کوئی ترقیاتی کام نہیں ہو رہے ہیں۔ ہم بار بار مطالبہ کرتے رہے ہیں کہ آپ اس ادارہ کو ختم کرنے سے بچائیے اور اس کو کچھ فنڈ دیجئے۔ میں ابھی بھی کہوں گا اور آپ سے مطالبہ کروں گا کہ کم از کم تین کروڑ روپئے Quli Qutub Shah Urban Development Authority کو دیجئے تا کہ کچھ کام کرائے جا سکیں۔ وہاں پر کام کرانا ضروری ہے کیونکہ آج پرانا شہر بہت ہی پسماندہ ہو چکا ہے۔ محترمہ پینل اسپیکر صاحبہ! ہم بار بار کہتے رہے اور بار بار مطالبہ کرتے رہے اور یہ بولتے رہے کہ پرانے شہر میں Charminar Pedestrianization Project کروایا جائے لیکن آج تک بھی اس پراجیکٹ پر کچھ نہیں ہوا۔ قطب شاہی ٹومبس ہیں، وہاں پر آغا خاں فاؤنڈیشن کام کر رہی ہے، ٹومبس کو خوبصورت کر رہی ہے۔ ٹومبس سے قلعہ گولکنڈہ کو جانے کے لئے راستہ ہے۔ 120 جائیدادیں ہیں، آپ ان کو acquire کیجئے، ان لوگوں کو متبادل مقام پر گھر دیجئے اور راستہ بنائیے ٹومبس سے لے کر گولکنڈہ فورٹ جانے کے لئے۔ اور پھر چارمینار کے پاس موسی ندی کے اطراف ہائی کورٹ کی خوبصورت بلڈنگ ہے، سٹی کالج کی بلڈنگ ہے، عثمانیہ دواخانہ ہے، چارمینار ہے، چومحلہ پیلس ہے، لاڑ بازار ہے، پتھر گٹی ہے، چوک ہے، اگر ہم اس کو develop کریں گے تو Tourism آئے گا۔

Madam Panel Speaker, I would like to bring to your kind notice and also through you to the Government

کہ صرف اتوار کے دن، تعطیل کے دن پچیس تا تیس ہزار لوگ چارمینار کو دیکھنے کے لئے آتے ہیں۔ اگر ایک آدمی سو روپئے بھی خرچ کرے گا تو آپ بتائیے کہ کتنا revenue آئے گا۔ آج Tourism ایک revenue generating department ہے۔ ہم اس سے پیسہ بنا سکتے ہیں۔ آپ کو ان areas کو develop کرنا چاہئے۔ پرانے شہر میں چارمینار بنانے سے پہلے چارمینار کا ایک ماڈل بنایا گیا تھا۔۔۔

which is called as Kaala Charminar situated at Santosh Nagar.

ایک چھوٹا ماڈل ہے اس کا۔ آج وہ خراب ہو رہا ہے۔ اس کو preserve کرنا چاہئے۔ پائیگاہ ٹومبس ہیں میڈم، very beautiful، ان کو preserve کرنا چاہئے۔ پرانے شہر کو ہم ایک tourist destination hub بنا سکتے ہیں۔

Salarjung Museum is known all over the world for its collection.

آج اس کو کرنا چاہئے۔ Charminar Pedestrianization Project کے لئے ہم بار بار مطالبہ کرتے رہے ہیں، لیکن نہیں ہوا۔ چوک کے پاس Clock Tower ہے، اتنا خوبصورت ہے، ایک antique market and book market بنا سکتے ہیں اور اس Clock Tower کو ہم improve کر سکتے ہیں۔ لیکن ہمارے بار بار بولنے کے باوجود اس پر بھی کوئی توجہ نہیں دی گئی ہے۔ میں امید کروں گا کہ حکومت اس تعلق سے ضرور غور کرے گی اور غور کرنے کے بعد ان مسائل پر ضرور توجہ دے گی۔ اور میں یہ بھی ضرور کہوں گا کہ آج اقلیتوں کی پسماندگی پر حکومت نے سنجیدگی کے ساتھ کافی اعلانات کئے، کافی وعدے کئے۔ میں امید کرتا ہوں کہ وہ اعلانات ضرور حقیقت میں تبدیل ہوں گے اور مسلمانوں کی پسماندگی دور ہوگی۔ پرانے شہر میں آج سب سے بڑا مسئلہ اگر کوئی ہے تو وہ لائٹ کا ہے۔ سی ایم صاحب نے ہمارے مطالبہ پر اس ایوان میں تیقن دیا اور کہا کہ پرانے شہر میں لائٹ بند نہیں ہوگی۔

Madam Panel Speaker, yesterday in my Constituency, there was no power for three hours. Day before yesterday also several parts of Old City was in dark.

وہاں پر لائٹ نہیں تھی۔ امتحانات کا زمانہ ہے۔ حافظ بابا نگر میں لائٹ تین تین گھنٹے بند تھی۔ ریاست نگر، رضا نگر، عیدی بازار وغیرہ، ان علاقوں میں لائٹ بند تھی۔ بہادر پورہ میں لائٹ بند تھی۔ شہر میں کئی گھنٹوں تک لائٹ بند رہتی ہے۔ تیقن دئے جاتے ہیں، وعدے کئے جاتے ہیں کے electricity کے بارے میں ایسا کریں گے، ایسا کریں گے، uninterrupted supply کریں گے۔ ہم بار بار مطالبہ کرتے رہے کہ آپ transformers کو enhance کیجئے، لیکن نہیں ہو رہا ہے۔ ہم نے بار بار مطالبہ کیا کہ third wire دیجئے، نہیں ہوا۔ گھروں کے اوپر سے ہائی ٹینشن وائر جا رہا ہے، ہم نے بار بار مطالبہ کیا کہ اس کو نکالئے، لیکن آج تک یہ نہیں ہوا۔ ہم Sub Stations کے لئے مطالبہ کر رہے ہیں، نہیں ہوا۔ پرانا شہر پسماندہ ہے۔

Madam Panel Speaker, before I forget, I just want to bring to your kind notice about the issue which is very important and needs to be taken care of, and that is, drug menace that is spreading in Hyderabad. Youth are getting addicted to drugs. Drug capsules are being sold. Brown sugar is being sold. Electronic Cigarettes are being sold. They are putting drugs in Electronic Cigarettes in the form of some solution and making the youth addicted to that. It is very important issue.

آج law and order کا مسئلہ بہت اچھا ہے۔ لیکن drugs کی لعنت سے نوجوان بچوں کو ہم کو بچانا ہوگا۔ یہ بہت خطرناک معاملہ ہے جو شہر میں ہماری آنے والی نسل کو تباہ و برباد کر رہا ہے۔ پورے پب میں، پورے کلبس میں، پورے پارٹیز میں، جائنٹس دئے جا رہے ہیں، ڈرگس دئے جا رہے ہیں، capsules دئے جا رہے ہیں، لوگ نشہ کر رہے ہیں، اور ایک بہت بڑا racket ہے جو ہماری آنے والی نسل کو تباہ کر رہا ہے۔ میں امید کروں گا کہ حکومت اس تعلق سے غور کرے گی اور اس پر کاروائی کرے گی۔

Another issue which I would like the Finance Minister saheb to clarify is the condition that is being imposed by the Central Government on Power Distribution Companies to revise the power traffic every three months. Today an article had come in Deccan Chronicle also. I want the Hon'ble Minister to give a reply on this. The bailout package of DISCOM, formulated by the Central Government under Ujwal DISCOM Assurance Yojana, reportedly stipulate that the Power Distribution Companies should go in for quarterly revision of power tariffs to reduce the high cost of power purchased by them. I compliment the Hon'ble Chief Minister saheb for assuring the people that there will not be any power tariff hike in the Financial Year 2017-18.

(BELL)

**(Hon'ble Speaker in the Chair)**

**MR.SPEAKER:-** Please conclude….

**SRI AKBARUDDIN OWAISI:-** I am concluding Sir. The observations of CAG…

بہت کم وقت ملا۔ وقت تو نہیں ملا صاحب۔ میں پھر سے آپ سے درخواست کروں گا کہ دو منٹ پہلے مجھے لے کے points آئے ہیں۔

Several observations have been made in CAG report. CAG report has been tabled in the Legislature today. The CAG observed that the Actual Expenditure of Telangana Government for the Financial Year 2015-16 amounted to Rs.1,39,360 crore and this represented shortfall of Rs.35,262 crore or 25% of the Estimate. Sir, grants such as roads, buildings, backward classes, minor irrigation, energy, tourism, art & culture, social welfare showed shortfall in spending. I must compliment the Government for not resorting to ways and means of advances from the Reserve Bank of India by way of special drawing facility and overdraft, to tide over the temporary shortfall in the cash balance. The Telangana Government has availed special drawing facility only for four days and the amount drawn was Rs.112 crore. I also compliment the Telangana Government for observations of the CAG that the GSDP is 3.23% for 2015-16, which is within the ceiling fixed based on the recommendations of the 14th Finance Commission. The CAG also observed that the entire money of Rs.17,835 crore in the year was utilized to meet the capital expenditure besides an amount of Rs.1,438 crore for revenue receipt was spent on capital expenditure making the total expenditure Rs.18,823 crore. However, the revenue surplus of the State Government for 2015-16 at Rs.238 crore was insufficient to meet the public debt discharge of Rs. 2,733 crore during the year and this was met from internal debt and loan from the Central Government. There was revenue surplus of Rs.238 crore and the fiscal deficit of Rs. 18,856 crore. The fiscal deficit constituted to 20% of the total expenditure.

Speaker Sir, I sincerely hope that the State's financial position would improve substantially in the next Financial Year and the revenue surplus would be much higher. Before concluding, I would like to say that when we see CAG report, we find that the

Health sector is suffering. The Education sector is also suffering.

کتنے vacancies کے بارے میں ہے، اور پھر کتنی چیزیں ہیں۔

In my next speech I would bring all the details. Sir, lastly, I would like to bring the issue of bifurcation of staff belonging to Andhra Pradesh and Telangana State. It is still pending. Several employees of Telangana state are working in Andhra Pradesh state for the last 2 ½ years. All those employees have to be reverted to Telangana state.

ایک زمانہ سے یہ مسئلہ pending ہے، میں جاننا چاہوں گا کہ آخر کب یہ مسئلہ حل ہوگا؟ ہمارے لوگ وہاں پر ہیں، ان کے لوگ یہاں پر ہیں۔ یہاں کے لوگوں کو بھی تکلیف ہے، وہاں کے لوگوں کو بھی تکلیف ہے، بہت مصیبت ہے۔ امید کرتا ہوں کہ حکومت اس تعلق سے بھی ضرور غور کرے گی۔ اور اب گرمی کا موسم ہے، ہم کو لوگوں کو گرمی سے بچانے کے لئے جو اقدامات کرنے ہیں، وہ بھی کرنے چاہئیں۔ میں یہ کہوں گا کہ شہر میں آج پانی کا بہت بڑا مسئلہ ہے۔ Summer Contingency Plan ہوتا تھا۔ اس پلان کو شہر میں اور دوسرے اضلاع میں implement کیجئے۔ میں نے جو جو بھی مسائل اٹھائے ہیں، امید کرتا ہوں کہ حکومت کی جانب سے اس پر غور کریں گے۔ اور آسرا پینشن بھی جو eligible لوگوں کو دینا ہے، میں امید کرتا ہوں کہ کوئی mechanism لائیں گے تا کہ fresh applications کو بھی لیا جا سکے۔ اور میں conclude کرتے ہوئے محترم اسپیکر صاحب، آپ سے یہ کہوں گا کہ Appropriation Bill کے سلسلہ میں ہماری پارٹی کی جانب سے ہم حکومت کی تائید کرتے ہیں اور امید کرتے ہیں کہ سارے مسائل کو حل کرتے ہوئے اس تلنگانہ ریاست کو خوشحال ریاست بنائیں گے اور بنگارو تلنگانہ بنانے میں ہمارا جو بھی تعاون ہے، ہم حکومت کو دیں گے۔ ہم ایک healthy opposition کی طرح کام کریں گے۔ ہم ضرور حکومت کے ساتھ ان کے allied partners ہیں، لیکن حکومت کے غلط کاموں پر بھی ہم برابر حکومت کو روکیں گے اور کوشش کریں گے کہ اچھے کام ہوں اور امید کریں گے کہ مسلمانوں کو بارہ فیصد تحفظات جلد سے جلد دئے جائیں گے۔ SCs and STs کو بھی جو تحفظات کا وعدہ کیا گیا ہے، وہ بھی پورا کیا جائے گا۔ بی سیز جو چھوٹ گئے ہیں، ان کو بھی تحفظات دیں گے، اور بی سیز کے تحفظات کا اب جو تناسب ہے، percentage ہے، اس کو بھی بڑھائیں گے۔ ہم امید کرتے ہیں کہ ہر کسی کو موقع ملے گا اور ہر کسی کی زندگی میں خوشحالی آئے گی۔ شکریہ اسپیکر صاحب۔

**12.10 మ.** శ్రీ మర్రి జనార్దన్ రెడ్డి (నాగర్ కర్నూల్):- అధ్యక్ష, ద్రవ్య వినియోగ బిల్లుపై సభలో మాట్లాడే అవకాశం కల్పించినందుకు మీకు, మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చినట్లుగా, తీరొక్క కులాలకు బడ్జెట్‌ను కూర్చి తెలంగాణ బడ్జెట్‌ను సద్దుల బతుకమ్మగా పేర్చిన ముఖ్యమంత్రి గారికి తెలంగాణ ప్రజలందరి తరఫున ప్రత్యేక ధన్యవాదాలు.

అధ్యక్ష మొన్న బడ్జెట్‌ను ప్రవేశ పెట్టిన మరునాడు నేను నా నియోజకవర్గంలో ఉండి టి.వి.లో చూశాను. గత 60 సంవత్సరాలుగా అణగారిన బ్రతుకులతో, నీరు గారిన బ్రతుకులతో, నిరుత్సాహంతో బ్రతుకు మీద విరక్తితో ఉన్న తెలంగాణ ప్రజలు గ్రామ గ్రామాల నుంచి చేప పిల్లలతోటి, గొనే సంచులతోటి అదే విధంగా అన్ని రకాల కులవృత్తుల వారు ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు చెప్పడానికి వచ్చినప్పుడు, ముఖ్యమంత్రి గారి నివాస గేట్లు తీస్తే అందరూ ఆనందంతో పరిగెడుతుంటే తెలిసింది బడ్జెట్ గురించి. వాళ్ల బ్రతుకుల్లో తెలిసింది బడ్జెట్ అంటే ఏమిటో.

మొట్టమొదటిసారి గ్రామాలలో రచ్చబండ దగ్గర, చేపల చెరువుల దగ్గర, గొర్రెల మందల దగ్గర, పంట పొలాల దగ్గర, దళిత వాడల్లో ప్రజలంతా చర్చించుకుంటున్న ప్రజా బడ్జెట్‌పై నాకు మాట్లాడ్డానికి అవకాశం కల్పించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

బడ్జెట్ అంటే ఇంతకు ముందు కేవలం ఆర్థికవేత్తలకో, వ్యాపార వర్గాల వారికో మాత్రమే ఆసక్తి ఉండేది. బడ్జెట్ మర్మం కూడా వారికే అర్థం అయ్యేది. ప్రజలు చెల్లించే పన్నులు వారి అభివృద్ధి కోసమే ఖర్చు చేసేందుకు వ్రాసుకునే ముఖ్యమైన ఆర్థిక ప్రణాళిక బడ్జెట్. కానీ, ఈ బడ్జెట్ ఎవరి కోసం పెడతారో, ఎవరి డబ్బులతో పెడతారో, ఎవరి సంక్షేమం పేరుతో పెడతారో వారికే అర్థం కాని బడ్జెట్లను మనం గతంలో చూశాము.

సభలో బడ్జెట్ పెట్టగానే అధికార పక్ష సభ్యులు అద్భుతమని, ప్రతిపక్షసభ్యులు అధ్వాన్నం అని చెప్పడం గతంలో ప్రతి ఏడాది జరిగిన తతంగమే. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు మన ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ గారు చరిత్ర గతిని మార్చారు అధ్యక్షా. పేద ప్రజలకు సామాన్య ప్రజలకు అర్థం అయ్యే రీతిలో బడ్జెట్‌ను తీర్చి దిద్దారు. బడ్జెట్ అంటే ఏదో బ్రహ్మ పదార్థం అనే భావనను తొలగించారు.

బడ్జెట్ ద్వారా మన బ్రతుకుకే కొత్త అర్థం ఇచ్చారు. బడ్జెట్ ప్రసంగాలలో ఇప్పటి వరకు చరిత్రలో ఎన్నడూ ప్రస్తావించని అంశాలు, ఎప్పుడూ స్మరించని పదాలు, ఎన్నడూ ఉచ్ఛరించని కులాలు, ఎన్నడూ పట్టించుకోని వర్గాలు, ఎవరూ గుర్తించని రంగాలు ఎన్నో ఈ సారి మన బడ్జెట్‌లో వచ్చి చేరాయి. అధ్యక్షా, ఓహో, బడ్జెట్ అంటే ఇదా అని ప్రజలు ఇప్పుడు తేటపడ్డారు. వారికి బడ్జెట్ అర్థమైంది. బడ్జెట్ అంటే మనకు ఉన్న అనుభవం ఏమిటి? లోటు బడ్జెట్, మిగులు బడ్జెట్, ద్రవ్యలోటు, రెవెన్యూ లోటు, ఎఫ్.ఆర్.బి.ఎమ్., ప్లాన్, నాన్-ప్లాన్, జి.డి.పి., పర్ క్యాపిటా, బడ్జెట్‌లో ఒకప్పుడు ఇలాంటి పదాలే కనిపించేవి. ఇవి సామాన్యులకు ఏమైనా అర్థం అవుతాయా అధ్యక్షా? ఈ రోజు తెలంగాణలోని ప్రజలకు జీవ గంజి పోసి జీవం

నిలబెట్టిన బడ్జెట్ అధ్యక్షా ఇది. ఎండిపోయిన బీళ్లకు నీళ్లు ఇచ్చే బడ్జెట్ ఇది. కోతలు లేని కరెంట్‌కు, కుల వృత్తులకు ప్రాణం పోసిన బడ్జెట్ ఇది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు పునరుజ్జీవం ఇచ్చిన బడ్జెట్ ఇది. సప్త వర్ణాల సకల జనుల సంక్షేమాన్ని సాధించిన బడ్జెట్ ఇది. చరిత్రలో మొదటిసారిగా గ్రామీణ ప్రాంతాల వారు బడ్జెట్ గురించి మాట్లాడుకుంటున్నారు. బడ్జెట్‌లో తమ బ్రతుకులను చూసుకుంటున్నారు.

**12.20 ప.** అధ్యక్షా, చరిత్రలో మొదటిసారి గ్రామీణ ప్రాంతాల్లో బడ్జెట్ గురించి మాట్లాడుకుంటున్నారు. బడ్జెట్‌లో తమ బ్రతుకును చూసుకుంటున్నారు. తెలంగాణా వస్తే బడ్జెట్ స్వరూప, స్వభావాలు ఎట్లా మారిపోతాయో చూపించిన బడ్జెట్ ఇది. అభివృద్ధి అంటే కేవలం నగరంలో ఫ్లైఓవర్లు కాదు, అభివృద్ధి అంటే పల్లెలు , ఆ పల్లెల్లో చిన్న చిన్న వృత్తులతో పొట్టపోసుకునే ప్రజలు అని మా ప్రభుత్వం నిరూపించింది. ఇప్పటివరకు సాగిన బడ్జెట్లు నేల విడిచి సాము చేశాయి. రాష్ట్రంలో ఎక్కువ మంది వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారు. ఎక్కువ మంది పల్లెల్లో జీవిస్తున్నారు. ఎక్కువ మంది గ్రామీణ ప్రాంతాలలో పని చేసుకొని బ్రతుకుతున్నారు. ఎక్కువ మంది కుల వృత్తుల మీద ఆధారపడుతున్నారు. గతంలో బడ్జెట్లో వీరి గురించి పట్టించుకోలేదు. బడ్జెట్ అంటే ఎకానమీ, ఎకానమీ అంటే పారిశ్రామికీకరణ, ఎకానమీ అంటే అర్బనైజేషన్. దేశం అభివృద్ధి చెందాలంటే పట్టణీకరణ జరగాలి. దేశం అభివృద్ధి చెందాలంటే పారిశ్రామికీకరణ జరగాలి. ఈ ఓరియంటేషన్‌తో పాలకులు ఉండేవారు. వ్యవసాయానికి గ్రామీణ భారతానికి ఎంత తక్కువ నిధులిస్తే అంత గొప్ప బడ్జెట్ అనే విధంగా గతంలో పరిస్థితి ఉండేది.

దేశ జిడిపిలో వ్యవసాయం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు తక్కువ ప్రాధాన్యత ఇచ్చేవారు కాబట్టివాటికి ప్రాధాన్యత ఇవ్వవద్దని ఓ నియమం అమలులో ఉండేది. ఏమైనా పట్టణాలలో ఉండే పారిశ్రామికవేత్తలకు రాయితీలు కల్పించడానికి, పెద్ద పెద్ద వ్యాపార వేత్తలకు మేలు చేయడానికి మాత్రమే ఎక్కువ ఆసక్తి కనపరచేవారు. దీని వల్ల సమాజంలో పేదలు మరింత పేదలుగా, ధనికులు మరింత ధనికులుగా మారే పరిస్థితికి మనమే బాట వేశాము. కాని ఈనాడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ రూపకల్పనలో సరికొత్త పంథాను ఎంచుకోవడం జరిగింది. ఇది దేశానికే ఆదర్శం కాబోతున్నది. ఇది సాంప్రదాయ బడ్జెట్ కాదు, ఆషామాషీ బడ్జెట్ కాదు. ఇది రొటీన్ బడ్జెట్ కాదు. ఇది ఎక్కువ శాతం ఆధారపడిన వ్యవసాయ రంగానికి ఊతమిచ్చిన బడ్జెట్. ఎక్కువ మంది జీవిస్తున్న గ్రామాలను పట్టించుకున్న బడ్జెట్ ఇది. సమాజంలో ఎక్కువ శాతం ఉన్న బడుగు, బలహీన వర్గాలకు పెద్దపీట వేసిన బడ్జెట్. పేదల ఆకలి తీర్చిన బడ్జెట్ ఇది. సామాజిక అంతరాలను తొలగించడానికి ప్రయత్నం చేసిన బడ్జెట్. బడ్జెట్ అత్యంత సమతుల్యంగా ఉంది. ఈ రాష్ట్ర పరిస్థితులకు అతికినట్లు ఉంది. అటు పేదల సంక్షేమాన్ని పట్టించుకున్నది. వారి చదువుకు, వారి ఉపాధికి బాధ్యత వహించింది. నిరుపేదలకు మేము అండగా ఉన్నామని ప్రభుత్వం మాటల్లో కాదు, చేతలలో చెప్పింది. వ్యవసాయాన్ని లాభసాటి చేయడానికి ఈ బడ్జెట్‌లో ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారు. శరవేగంగా పెరుగుతున్న పట్టణీకరణ దానికి ఎదురయ్యే సవాళ్లను ఈ బడ్జెట్ పరిష్కరిస్తుంది. పారిశ్రామిక రంగానికి చేయూతనిచ్చింది. మౌలిక సదుపాయాల కల్పనకు ఈ బడ్జెట్ సముచిత ప్రాధాన్యం ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వం ప్లాన్, నాన్ ప్లాన్ బడ్జెట్ ఉండవద్దని చెప్పిన మొదటి ఏడాదే, తెలంగాణ రాష్ట్రం నిర్వహణ పద్దు, ప్రగతి పద్దు అనే పేర్లతో సరికొత్త బడ్జెట్ నమూనాను ప్రవేశపెట్టింది. ఇది యావత్ దేశానికి దారిచూపింది.

మన ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ వర్గాలు ఎక్కువ ఉన్న రాష్ట్రం ఇది. ఈ వర్గాల కోసమే బడ్జెట్‌లో రూ.35వేల కోట్లు కేటాయించారంటే ప్రభుత్వం పేదల సంక్షేమానికి ఎంత ప్రాధాన్యం ఇస్తున్నదో అర్థమవుతున్నది. దేశంలో మరెక్కడా లేని విధంగా ఏ రాష్ట్రంలో చేయని విధంగా గతంలో ఏ పాలకులూ ఆలోచించని విధంగా సమాజంలో అత్యంత వెనుకబడిన వర్గాల పైన ఎస్‌సి, ఎస్‌టిల కోసం ఈ బడ్జెట్ సరికొత్త బంగారు బాటపరిచింది. ఎస్‌సి, ఎస్‌టిల కోసం స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ క్రియేట్ చేయడమే కాకుండా వాటి సద్వినియోగానికి ఒక చట్టం కూడా తేవడం . ఈ సంవత్సరం ఖర్చు కాకుంటే వచ్చే సంవత్సరానికి వాటిని బదిలీ చేయడం చారిత్రాత్మకం . ఇది ఖచ్చితంగా ఎస్‌సి, ఎస్‌టి వర్గాల జీవితాల్లో వెలుగు తెచ్చే గొప్ప ప్రయత్నం .

సమాజంలో బిసిలు యాభై శాతం మంది ఉన్నారు. వారిని గతంలో ఎవరూ పట్టించుకోలేదు. అసలు బడ్జెట్‌లో వారి ఊసే ఉండేది కాదు. బిసిల అభివృద్ధికి పెద్దయెత్తున నిధులు కేటాయించారు. గొర్రెల కాపరులు, మత్స్యకారులు, రజకులు, చేనేత కార్మికులు, గీత కార్మికులు, నాయి బ్రాహ్మణులు, విశ్వ బ్రాహ్మణులు మొదలైన వారందరికీ ప్రత్యేక స్కీమ్‌లు తెచ్చారు. ఎప్పుడూ, ఎవరూ వారిని గురించి పట్టించుకోకపోవడంతో దిక్కుతోచని స్థితిలో జీవిస్తున్న అత్యంత వెనుకబడిన వర్గాల కోసం ఎమ్‌బిసి కార్పోరేషన్ ఏర్పాటు చేశారు. వారికి రు.1000 కోట్ల నిధులు కేటాయించడం అన్నది ఒక రికార్డ్.

ఈ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి మైనారిటీలకు ప్రాధాన్యత ఇస్తూనే ఉన్నది. ఈ బడ్జెట్‌లో కూడా అది కొనసాగింది. మహిళల నిజమైన అభివృద్ధికి పాటుపడుతున్న ప్రభుత్వం అందుకు తగినట్లుగానే నిధులు కేటాయించింది. ఆసుపత్రిలో ప్రసూతి చేయించుకునే మహిళలకు రూ.12వేల ఆర్థిక సహాయం అందించే కార్యక్రమం, గర్భస్థ మరణాల రేటును రాష్ట్రంలో గణనీయంగా తగ్గించడానికి వీలు కల్పిస్తున్నది.

కల్యాణలక్ష్మి కార్యక్రమం ప్రజల నీరాజనాలు అందుకుంటుంది. ఆ పథకానికి ఇచ్చే సాయాన్ని పెంచడం నిజంగా గొప్పపని. ప్రజలంతా దీన్ని హర్షిస్తున్నారు. పేదింటి ఆడపిల్ల పెండ్లికి ప్రభుత్వం భరోసా ఇవ్వడం దేశంలో కాని, ప్రపంచంలో కాని మరెక్కడా లేదు. ఆడపిల్ల అంటే లక్ష్మి అనే మాటలను తెలంగాణ ప్రభుత్వం నిజం చేస్తున్నది.

ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ వర్గాలు ఆర్థికంగా , సామాజికంగా, రాజకీయంగా ఎదగాలని ప్రయత్నం చేస్తున్నట్లు ఈ బడ్జెట్‌లో కనిపించింది. రెసిడెన్షియల్‌స్కూల్స్ ప్రారంభించడానికి అనుగుణంగా బడ్జెట్‌కేటాయింపులు చేసింది. 60 శాతం ఆధారపడ్డ వ్యవసాయానికి బడ్జెట్‌లో 25 శాతం నిధులు కేటాయించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ. వ్యవసాయ శాఖ బడ్జెటే కాకుండా నీటిపారుదల శాఖ, మార్కెటింగ్ శాఖ, రెవిన్యూ శాఖ, ఉద్యానవన శాఖ మొదలైన శాఖల ద్వారా రైతులకు మేలు చేసే కార్యక్రమాలు అమలవుతున్నాయి. పెద్దఎత్తున సాగుతున్న మిషన్ కాకతీయ ప్రాజెక్టుల నిర్మాణం తెలంగాణ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయడానికి ఉపయోగపడుతుంది. నగరాలు, పట్టణాలు శరవేగంగా పెరుగుతున్నాయి. ప్రజలు ఉపాధికోసం, ఉద్యోగం కోసం, విద్య కోసం, మెరుగైన జీవితం కోసం పట్నం బాట పడుతున్నారు. దీనివల్ల పట్టణాలు విస్తరిస్తున్నాయి. పట్టణ జనాభా తెలంగాణలో పెరిగిపోతున్నది. సవాళ్లు కూడా పెరిగిపోతున్నాయి. గత ప్రభుత్వాలు పట్టణాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడానికి ఏమాత్రం ప్రాధాన్యం ఇవ్వలేదు. కాని తెలంగాణ ప్రభుత్వం కేవలం పట్టణాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడానికి రు.5వేల కోట్లు వెచ్చిస్తున్నది. హైదరాబాద్, వరంగల్‌లాంటి పెద్ద నగరాలకే కాకుండా చిన్న పట్టణాలకు సైతం నిధులు కేటాయించింది. ప్రభుత్వం రంగ సంస్థలు గతంలో ఇబ్బంది పడుతున్నా ఎవరూ పట్టించుకోలేదు. నేడు ప్రభుత్వ రంగ సంస్థల బలోపేతానికి చర్యలు తీసుకుంటోంది. వారికి ఆర్థికంగా చేయూతనిస్తోంది. ఇది అందరినీ పట్టించుకున్న, అందిరినీ మెప్పించిన బడ్జెట్. తెలంగాణలో ప్రతి పౌరుడు ఇది తమ కోసం తయారుచేసిన బడ్జెట్ అని ఫీల్ అవుతున్నారు. ఇది తమ తలరాత మారుస్తుందని నమ్ముతున్నారు.

నా నియోజక వర్గంలో యాదవ కులాల వారు బీరప్ప పండుగ చేసుకుంటుంటే నేను వెళ్లాను. వాళ్ల ముఖాలలో ఆనందం వెల్లివిరుస్తోంది. ఇన్ని సంవత్సరాలలో మా యాదవులను, బిసిలను ఏ ప్రభుత్వమూ పట్టించుకున్న పాపాన పోలేదు. తెలంగాణ రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల బడ్జెట్ పెట్టారని ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు చెప్పమని అన్నారు. ఇది ప్రజారంజకమైన బడ్జెట్. గతంలో కాంగ్రెస్ నాయకులు ప్రతి సమావేశంలో లేచి, గత పాలకులు ఏమి చేయలేదా? అని అడుగుతున్నారు. వాళ్లు చాలా అద్భుతంగా చేశారు. ఏ దేశంలో, ఏ రాష్ట్రంలో చేయని అద్భుతమైన పనులు చేశారు. భూమిని, నీళ్లను, ఆకాశాన్ని వదలలేదు. భారత దేశ చరిత్రలో గతంలో గాంధీజీ, సుభాష్ చంద్రబోస్, సర్దార్ వల్లాభాయ్ పటేల్ గుర్తు వచ్చేవారు. కాంగ్రెస్ పుణ్యమా అని త్రిజి స్పెక్ట్రమ్ – రాజా, విజయ్‌మాల్యాలాంటివారు గుర్తు వస్తున్నారు. వీరు చాలా అద్భుతాలు చేశారు. కల్యాణ లక్ష్మికి సంబంధించి మా నియోజక వర్గంలో 350 మందికి చెక్కులు పంచిపెట్టడం జరిగింది. ఆ కుటుంబాల ముఖాలలో ఎంతో ఆనందం కనిపించింది. రాష్ట్ర ప్రభుత్వ సేవలు ప్రజలకు చేరడం జరిగింది. పేద ప్రజలకోసం కూర్చిన బడ్జెట్ ఇది. కల్యాణ లక్ష్మీ ద్వారా ఎన్నో పేదింటి అమ్మాయిల జీవితాలలో వెలుగును చూస్తున్నాయి. ఇలాంటి బడ్జెట్ గురించి చెప్పుకుంటే పోతే వింటే రామాయణమంత, చెబితే భాగవతమంత అనే విధంగా బడ్జెట్ రూపకల్పన చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ చరిత్ర 29 రాష్ట్రాలకు మార్గదర్శకంగా ఉండబోతోంది. ఈ బడ్జెట్‌పై మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

**12.30 మ.**

**శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం): –** అధ్యక్ష, ద్రవ్య వినిమయ బిల్లు పై మాట్లాడే అవకాశం కల్పించినందుకు మీకు, ఆర్థిక మంత్రి గారికి, ముఖ్యమంత్రి గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అధ్యక్షా, మనకు ఇది నాలుగవ బడ్జెట్. 2017–18 బడ్జెట్, గత బడ్జెట్ ఖర్చులకు భిన్నంగా ఉంటుందని ఊహించలేము. మా పార్టీ, కాంగ్రెస్, బీజేపి, తెలుగు దేశం పార్టీలకు అతీతంగా ఉండాలని, ఈ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి జరగాలని కోరుకుంటుంది. ఆర్థిక మంత్రి గారు లక్షా నలభై తొమ్మిది వేల ఆరు వందల నలభై ఆరు కోట్ల రూపాయల బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. అధ్యక్షా, నేను ప్రస్తావించే అంశాలను పరిష్కరించాలని ఈ సందర్భంగా కోరుతున్నాను. ఈ రాష్ట్రంలో నూటికి 93 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసి, ఎంబీసి, మైనారిటీలు, వికలాంగులున్నారు. జనాభాలో సగ భాగం మహిళలున్నారు. వీరంతా

సామాజికంగా, ఆర్థికంగా వివక్షకు గురవుతున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఈ అసమానతలు పోయే విధంగా బడ్జెట్‌లో ఆయా వర్గాల జనాభా దామాషా ప్రకారం బడ్జెట్‌లో వాటా కేటాయించి, వాటికి చట్టబద్ధత కల్పించి ఖర్చు చేయాలని మా పార్టీ గత కొంత కాలంగా కోరుతూ వస్తున్నది. ప్రధానంగా మా పార్టీ అయిదు నెలల్లో అనేక అంశాలు ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చాము. వాటన్నింటిని ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి పరిష్కరించాలని కోరుతున్నాను. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ మాదిరిగా బీసి సబ్‌ప్లాన్‌ని తీసుకురావాలని కోరుతున్నాము. సంక్షేమ హాస్టళ్లలో బోధన, బోధనేతర సిబ్బంది పనిచేస్తున్నారు. వారికి కనీస వేతనాలను అమలుపరచాలి అదే విధంగా ఉద్యోగ భద్రతను కల్పించాలని కోరుతున్నాము. ఈ సంవత్సరం రాష్ట్రంలో 150 మండలాల్లో కరువు సంభవించి, సుమారు 14 లక్షల మంది ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లారు. అన్ని ప్రాంతాల్లో స్థానికంగా ఉపాధి పనులు ప్రారంభించి, వలసలను నివారించాలని, ఉపాధి బకాయిలు యివ్వాలని, ఫీల్డ్ అసిస్టెంట్లకు కనీస వేతనాలు ఇవ్వాలని, పని ప్రదేశాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరాం. వెంటనే ఈ సమస్యపై దృష్టి పెట్టాలని కోరుతున్నాను. రైతులకు సంబంధించి, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు వారికి నష్ట పరిహారం, ఆత్మహత్యలు చేసుకున్న వారికి ఎక్స్‌గ్రేషియా ఇస్తామని అదే విధంగా రుణ విముక్తి కమీషన్, పావలా వడ్డీ మాఫీ విషయాలను బడ్జెట్‌లో ప్రస్తావించలేదు. గద్వాల విత్తన రైతుల పరిహారంపై కమిటీ ఇచ్చిన రిపోర్ట్ అమలు చేయాలని కోరాం. పప్పు, ఇతర తృణ ధాన్యాలకి మద్దతు ధర కల్పించాలని కోరాము. ఆ విషయమై ప్రభుత్వం స్పష్టతనివ్వలేదు. వారికి మద్దతు ధర కల్పించి, ఆదుకోవాలని కోరుతున్నాను. హైదరాబాదు నగరం చుట్టూ పారిశ్రామిక రంగంలో సుమారు 5 లక్షలు కార్మికులున్నారు. వీరిలో 80 శాతం కాంట్రాక్టు, క్యాజువల్ కార్మికులే ఉన్నారు. కనీస వేతనం, 8 గంటల పనివిధానం, పీఎఫ్, ఈఎస్ఐ, బోనస్, భద్రత వంటి చట్టబద్ధ సౌకర్యాలు అమలు కావడం లేదు, వాటిని వెంటనే అమలు చెయ్యాలని కోరుతున్నాను. ఈ ప్రభుత్వ కాలంలోనే సుమారు 100 భారీ పరిశ్రములు, కాగజ్‌నగర్ సిర్పూర్ పేపర్‌మిల్లు, వరంగల్ కమలాపురం మిల్లు, నిజంషుగర్స్ మిల్లులు మూతపడ్డాయి. అవి మూతపడడం వల్ల పది వేల మంది ఉపాధి కోల్పోయారు. అలాగే 2500 చిన్న పరిశ్రములు మూతపడి వేలాది మంది కార్మికులు రోడ్డున పడ్డారు. వీటిని తెరిపించి, కార్మికులకు ఉపాధి కల్పించాలని కోరుతున్నాను. రాష్ట్రంలో షెడ్యూల్ పరిశ్రమల్లో అయిదు సంవత్సరాలకొకసారి వేతన సవరణ చేయవలసి ఉన్నప్పటికీ పది సంవత్సరాలు అవుతున్నా దాన్ని సవరించకపోవడం వల్ల కార్మికులు ఆర్థికంగా నష్టపోతున్నారు. కార్మిక నాయకుడు నర్సింహారెడ్డి గారు కార్మిక శాఖా మంత్రిగా ఉన్నారు. ప్రభుత్వానికి ఆర్థిక భారం లేని ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతున్నాను. విద్యుత్ రంగంలో స్టోర్, హమాలి లోడింగ్ అన్‌లోడింగ్ కార్మికులతో పాటు 25 వేల మంది, సింగరేణిలో 25 వేల మంది, ఆర్టీసీలో 5 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులుగా తక్కువ వేతనాలకు పనిచేస్తున్నారు. వీరి సర్వీసులను రెగ్యులరైజ్ చెయ్యాలి. తెలంగాణ రాష్ట్రంలో ఏడు లక్షల మంది బీడి రంగంలో కార్మికులు ఉపాధి పొందుతున్నారు. జీఓ నెం. 41, కాంట్రాక్టర్ల ఒత్తిడి వల్ల అమలు కావడం లేదు. దాన్ని వెంటనే అమలు చెయ్యాలని కోరుతున్నాను. హైదరాబాద్ మహానగరంలో 20 లక్షల మంది అసంఘటిత రంగ కార్మికులున్నారు. భవన నిర్మాణ కార్మికులకు తప్ప హమాలీ, ఆటో తదితర కార్మికులకు సంక్షేమ బోర్డులు లేవు. వెల్ఫేర్ బోర్డులు ఏర్పాటు చేసి అందరికీ సభ్యత్వ నమోదు కల్పించి, కార్మికులకు చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలి. రాష్ట్రంలో ప్రభుత్వ శాఖలో 2.50 లక్షల మంది కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులున్నారు. వారిని పర్మినెంట్ చెయ్యాలని కోరుతున్నాను. అదే విధంగా జీఓ నెం. 14 జారీ చేశారు. ఆశా వర్కలకు అదనపు వేతనం ఇవ్వకుండా అన్ని పనులు చేయించుకుంటున్నారు. గర్భిణీస్త్రీలకు వారు ఎంతో సేవ చేస్తున్నారు. కాబట్టి వారి వేతనాలు పెంపుదల గురించి ఆలోచించాలి. 108,104, ఐకెపి, మధ్యాహ్న భోజనం స్కీమ్ వర్కర్లకు వేతనాలు పెంచాలి. హౌసింగ్ బోర్డు నుండి తొలగించిన 1159 మంది ఉద్యోగులకు ఇంతవరకూ ఉద్యోగాలు సర్దుబాటు చేయలేదు. ఏదైనా ప్రభుత్వ రంగంలో వారికి ఉద్యోగాలు కల్పించాలి. అదే విధంగా భూ నిర్వాసితులకు 2013 చట్ట ప్రకారం పరిహారం ఇవ్వాలి. ప్రాధాన్యతా క్రమంలో ప్రాజెక్టులను అదనపు ఆర్థిక భారం లేకుండా నిర్దిష్ట కాలంలో పూర్తి చెయ్యాలి. దుమ్ముగూడెం మండలం ప్రగడపల్లి ఎత్తిపోతల పథకాన్ని టీఎస్‌పి ఫండ్స్ ద్వారా పూర్తి చేయాలని కోరుతున్నాను. భద్రాచలం పట్టణంలో డెబ్బై వేల జనాభా ఉంది. మిషన్ భగీరథ ద్వారా నీటిని ఇస్తామని కేటీఆర్ గారు చెప్పారు. ఆ విషయమై వెంటనే చర్య తీసుకోవాలి. మా ప్రాంతంలోనే ఆరేడు కాలనీలలో ఇళ్లపైనుండీ వెళ్తున్న కరెంట్ వైర్లు వెళ్తున్నాయి. ఈ విషయమై విద్యుత్ శాఖామంత్రి గారు చర్య తీసుకోవాలి. అదే విధంగా గిరిజనులు, దళితులకు సంబంధించి మూడెకరాల భూమి విషయంలో, అటవీ హక్కుల చట్టం విషయంలో ప్రత్యేక చొరవ తీసుకోవాలని, పాతపోడుదారులకు హక్కుపత్రాలిచ్చి రక్షణ కల్పించాలని కోరుతున్నాను.

(ఈ దశలో మైక్ కట్ చేయబడింది)

**12.40 ప.** శ్రీ ఆర్. కృష్ణయ్య: అధ్యక్షా, ద్రవ్య వినియోగ బిల్లుపై చర్చించే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ, ప్రధానంగా గౌరవ సభ్యులు గణాంకాలతో సహా లెక్కలు చెప్పారు. నేను వాటి జోలికి పోకుండా ప్రధానంగా ద్రవ్య వినియోగ బిల్లు మీద అంటే ఆదాయ, వ్యయాలు రెండూ సమతుల్యత పాటించడానికి ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టాలి అలాగే ప్రభుత్వం కొత్త స్కీములను ప్రవేశపెట్టాలని అనుకున్నప్పుడు ఆదాయాన్ని సమకూర్చే ప్రధాన భాగాలైన వాణిజ్య పన్నులు, ఆబ్కారీ ట్యాక్సెస్, రిజిస్ట్రేషన్, ట్రాన్స్‌పోర్టు, కేంద్ర ప్రభుత్వమిచ్చే గ్రాంట్లు, అప్పుల ద్వారా వచ్చే వివరాలకు సంబంధించి నేను మాట్లాడదల్చుకున్నాను. భూముల అమ్మకాల ప్రతిపాదనను ఈ సంవత్సరం ప్రభుత్వం విరమించుకున్నట్లుగా కనిపిస్తున్నది. దాదాపు 40 శాఖలకు సంబంధించిన అంశాల మీద ఖర్చులను పెట్టుకున్నాము.

ఆదాయ వనరులను సేకరించడంలో కొన్ని లూప్‌హోల్స్ ఉన్నాయి. కమర్షియల్ ట్యాక్స్ చెల్లింపులకు సంబంధించి ఎక్కువ మంది వ్యాపారులు పన్నును ఎగవేసే పద్ధతిని అవలంభిస్తున్నారు. పన్నుల ఎగవేతను అరికట్టడానికి ఎక్స్‌పర్ట్స్‌ను నియమించి చిన్న వ్యాపారస్థుల నుంచి పెద్ద పెద్ద కంపెనీల వరకు చర్యలు తీసుకోవాలి. ఎందుకంటే ప్రభుత్వంలోని కొందరు అధికారులు కూడా వాళ్లకి సహకరించేవారుంటారు. వ్యాట్ అనేది ఎవరూ ఉపేక్షించే అంశం కాదు. కాబట్టి దాని ద్వారా లభించే ఆదాయంలో కొన్ని లోటుపాట్లు ఉన్నాయి. వాటిని నివారించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. మద్యపానాన్ని ప్రోత్సహించొద్దని అనుకుంటున్నాం అది ఓ.కె కానీ వ్యాట్ ద్వారా వచ్చే ఆదాయాన్ని ఎలాంటి లూప్‌హోల్స్ లేకుండా ప్రభుత్వ ఖజానాకు అందేలా చూడాలి. ప్రస్తుతం రూ.40వేల కోట్లకు పైగా ఆదాయం వస్తుందని మనం అనుకుంటున్నాము. ఇది రాష్ట్ర ప్రభుత్వానికి ప్రధానమైన ఆదాయ వనరు. కాబట్టి ఆ లూప్‌హోల్స్‌ను అరికట్టి మరింత కట్టుదిట్టంగా పన్నులు వసూలు చేయడానికి ఒక ఎక్స్‌పర్ట్స్ కమిటీని వేసి వసూలు చేస్తే బాగుంటుందని ప్రభుత్వానికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

అదే విధంగా ఎక్సైజ్ ఆదాయానికి సంబంధించి ప్రభుత్వం మద్యపాన అమ్మకాలను ఎక్కువ ప్రోత్సహించడం సరైంది కాదు. ఎందుకంటే పేదవాళ్లు తాగడానికి ఈ మధ్య బెల్టు షాపులు ఎక్కువ అందుబాటులో ఉంటున్నాయి. ఆ శాఖలోనే మద్యపాన నిషేధం ఉన్నది. కల్లును ప్రోత్సహించండి కానీ వైన్స్‌ను ప్రోత్సహించొద్దు. మద్యం తాగొద్దని ప్రజలకు ప్రచారం చేసే దిశగా మద్యపాన నిషేధ శాఖ మరిన్ని చర్యలు తీసుకోవాలి.

అదే విధంగా, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్, ట్రాన్స్‌పోర్టులలో కూడా పన్నులు వసూలు చేయడంలో లూప్‌హోల్స్‌ను అరికట్టి, గతంలో ఉన్న బకాయిలను గానీ ప్రస్తుతానికి సంబంధించి గానీ అవసరమనుకుంటే ఎక్కువ బకాయిలున్న వారికి డిస్కౌంట్‌నిచ్చి బకాయిలు పెండింగు పెట్టకుండా వసూలు చేస్తే బాగుంటుందని మీద్వారా ప్రభుత్వానికి సూచిస్తున్నాను. మనది కొత్త రాష్ట్రం కాబట్టి కేంద్ర ప్రభుత్వం ద్వారా ఎక్కువ గ్రాంట్లు, వివిధ రకాల పథకాల అమలు కోసం సాధ్యమైనంతవరకు బడ్జెట్‌ను రాబట్టడానికి ఎక్స్‌పర్ట్స్ ఆఫీసర్లను నియమించి ఏయే మార్గాల ద్వారా ఎక్కువ గ్రాంట్లు వస్తాయి, ఏయే మార్గాల ద్వారా ఎక్కువ సబ్సిడీ వస్తాయనేది చూసి ఎక్కువ ఆదాయ, వనరులను సేకరించాల్సిన అవసరమున్నది. ఎక్కువ ఆదాయం, వనరులున్నప్పుడే ప్రభుత్వం అనుకున్నటువంటి సంకల్పం పటిష్టంగా అమలు జరగడానికి అవకాశముంటుంది.

ప్రభుత్వం తన బడ్జెట్ వినియోగంలో ఎక్కువ ఫోకసింగ్ వ్యవసాయం మరియు సాగునీటి మీద పెట్టారు అది మంచిదే కానీ ఇండస్ట్రీస్ సెక్టార్ మీద కూడా దృష్టి పెట్టాల్సిన అవసరమున్నది. ఎందుకంటే మన రాష్ట్రంలో వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు ఖనిజ వనరుల ద్వారా భూగర్భ సంపద, జల సంపద వచ్చే ఇండస్ట్రీస్‌ని పెట్టాలి. రెండవది ఈ పరిశ్రమలను నెలకొల్పేటప్పుడు జనరల్‌గా మన దగ్గర సెంట్రలైజ్డ్ సిస్టం అయిపోయింది. ప్రైవేట్ పెట్టుబడిదారుడు ఎవరో టాటా, బిర్లా, రిలయన్స్ అంబానీలాంటి వారు వ్యవసాయం యొక్క అభివృద్ధి ద్వారా ఎక్కువ మంది లబ్ధి పొందుతారు. కానీ ఈ ఇండస్ట్రీస్ ద్వారా సెంట్రలైజ్డ్ డెవలప్‌మెంటే ఉంటుంది. ఒక్కొక్కరి దగ్గర లక్షల కోట్ల ఆదాయం కేంద్రీకృతమై ఉంటుంది. ఈ పాలసీని అరికట్టడానికి ప్రభుత్వం ఇప్పటికే ఎస్.సి, ఎస్.టి పాలసీని పెట్టింది.

అదే విధంగా ఎక్కువ మంది ప్రజలు ఇండస్ట్రీస్ వైపు మొగ్గు చూపడానికి డీ సెంట్రలైజేషన్ కావాలంటే బి.సి పాలసీని కూడా డిక్లేర్‌చేసి ప్రైవేట్ రంగంలో ఉన్నప్పటికీ ప్రభుత్వ ప్రోత్సాహకాలు ఉండాలి, ప్రభుత్వం యొక్క సబ్సిడీలు ఇచ్చి డీ సెంట్రలైజ్డ్ సిస్టాన్ని ప్రోత్సహించినట్లైతే ఎక్కువ మంది పరిశ్రమలు స్థాపించడం జరుగుతుంది. తద్వారా సంపద ఎక్కువ మంది చేతుల్లో ఉండి సామాజిక న్యాయం జరగడానికి అవకాశముంటుంది. కాబట్టి ఆగ్రో బేస్డ్ ఇండస్ట్రీస్ గానీ లేదంటే చిన్న తరహా, మధ్య తరహా, భారీ పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహించాలి. ఎందుకంటే చాలా కులవృత్తుల వారు కూడా ఈ మధ్య కాటన్ పరిశ్రమ, స్టీల్ పరిశ్రమ, చేనేత పరిశ్రమ వంటి ఇండస్ట్రీస్ సైడ్ వెళ్లిపోయారు. కాబట్టి కులవృత్తుల వారిని డైవర్ట్

చేయడం వలన రాష్ట్రసంపద గానీ దేశ సంపద గానీ జాతీయ సంపద గానీ డీ సెంట్రలైజ్డ్ సిస్టం ఉండటం వల్ల సంపదను అందరు అనుభవించడానికి, జరుగుతున్న అభివృద్ధి ప్రజలందరికి రీచ్ కావడానికి అవకాశముంటుంది. కాబట్టి ఇండస్ట్రియల్ పాలసీలో బి.సి పాలసీని అనుసంధానంచేసి ఎక్కువ మందికి సులభతరమైన పద్ధతులో ప్రోత్సాహకాలు అమలుచేస్తే బాగుంటుందని మీద్వారా ప్రభుత్వానికి సూచిస్తున్నాను.

వ్యవసాయ విధానానికి సంబంధించి మన రాష్ట్రం ఆగ్రోబేస్డ్ స్టేట్ కాబట్టి ప్రధానంగా ముఖ్యమంత్రిగారు గొర్రెల పెంపకానికి చాలా ఉదారంగా రూ.4వేల కోట్లు ఇచ్చారు. నన్ను చాలామంది పబ్లిక్ అడుగుతున్నదేమిటంటే గతంలో పశుక్రాంతి పథకం ద్వారా ఆవులు, బర్రెలు ఇచ్చారు. కాబట్టి గొర్రెలతోబాటు ఆ స్కీమును కూడా అమలుచేసి కొంతమందికి ఇస్తే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వానికి ఇది కొంచెం భారం కావచ్చు కానీ ఒకసారి ఆలోచించాలని నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఎందుకంటే పాలు, పాలకు సంబంధించిన ఇతర ప్రొడక్టులను కూడా మనం ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకుంటున్నాము. మన రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే పాలు మనకు సరిపోవడం లేదు. కాబట్టి మన రాష్ట్రంలో పాడి పరిశ్రమను ప్రోత్సహించడానికి ఆవులు, బర్రెలు ఇచ్చే ఆలోచన చేయాలని ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

సంక్షేమ రంగానికి సంబంధించి బి.సిలకు బడ్జెట్లో కేటాయింపులు చేయడమే కాకుండా MBCలకు ఒక కార్పోరేషన్ను ఏర్పాటుచేసి రూ.1000 కోట్లు మూలధనాన్ని ఏర్పాటుచేశారు. కానీ బి.సి కార్పోరేషన్కి బడ్జెట్లో ప్రత్యేకంగా ఎటువంటి కేటాయింపులు చేయలేదు. కాబట్టి గతంలో కేటాయించిన మాదిరిగా ఏ పద్ధతిలోనైనా కొన్ని నిధులు కేటాయిస్తే MBCల కేటగిరీకి చెందని కులాలకు కూడా బి.సి కార్పోరేషన్ ద్వారా ఆర్థిక తోడ్పాటును అందించడానికి అవకాశముంటుంది. దాదాపు పది ఫెడరేషన్లకు అంటే నాయీ బ్రాహ్మణ, రజక ఫెడరేషన్లకు కేటాయించినట్లుగా గీత ఫెడరేషన్కి, వడ్డెర కార్పోరేషన్కి, విశ్వ బ్రాహ్మణ కార్పోరేషన్కి, వాల్మీకి, మేదర, ఉప్పర, భట్రాజు, కుమ్మర, షాలివాహన కార్పోరేషన్లకు కూడా బడ్జెట్ కేటాయిస్తే బాగుంటుంది. లేదంటే MBCలకు కేటాయించిన దాంట్లోనుంచైనా కొన్ని నిధులను వీరికి కేటాయించి వాళ్ల అస్థిత్వాన్ని కాపాడాలి. వారేం భావిస్తున్నారంటే అనేక పోరాటాలుచేసి ఫెడరేషన్లు సాధించుకుని సొసైటీలు ఏర్పాటుచేయడంతోబాటు మెంబర్షిప్ చేశాం కాబట్టి వారికి కూడా రుణాలు కావాలని వారు ఆలోచన చేస్తున్నారు. కాబట్టి ప్రభుత్వం పాజిటివ్గా వారి సెంటిమెంటును, ఆలోచనను గౌరవించి ఈ ఫెడరేషన్లకు కూడా బడ్జెట్ కేటాయించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రధానంగా ఈ డిపార్ట్మెంటులో గతంలో ఇచ్చిన బిల్డింగ్ కన్స్ట్రక్షన్స్ గానీ రెసిడెన్షియల్ పాఠశాలల కన్స్ట్రక్షన్స్ గానీ కేటాయించిన నిధులను ఖర్చు పెట్టలేదు. ఈసారి అసలుకే కేటాయించలేదు కాబట్టి దానిమీద కూడా ప్రభుత్వం పునరాలోచించాలి. ఎందుకంటే ఇది మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన అంశం కాబట్టి ఈ దిశగా ప్రభుత్వం ఆలోచన చేయాలని మీద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

**శ్రీ కె. జానారెడ్డి:–** అధ్యక్షా, మా సభ్యుడికి అయిదు నిమిషాలు మాట్లాడే అవకాశమివ్వండి.

**మిస్టర్ స్పీకర్:–** జానారెడ్డి గారూ, చాలా సమయం ఇచ్చాము. ఏమైనా ఉంటే క్లారిఫికేషన్లలో అడగండి. Now, reply by the Chief Minister.

**శ్రీ కె. చంద్రశేఖర్ రావు:–** అధ్యక్షా, నిన్న నేను కూడా విన్నాను. తమరు చాలా స్పష్టంగా అడిగారు. ఒక పార్టీకి ఒక గంట సమయం మాత్రమే చర్చించేందుకు అవకాశమున్నదంటే ఉత్తమ్ కుమార్రెడ్డి గారు ఒప్పుకున్నారు. కానీ వారికే మీరు గంటంబావు సమయమిచ్చారు. బడ్జెట్కి సంబంధించి అన్ని పద్దుల గురించి చక్కగా చర్చించుకొని డిమాండ్లన్నింటిని పాస్ చేసుకొని అప్రొప్రియేషన్కి వచ్చాము. అవశేష ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో తెలంగాణ రాష్ట్రాన్ని పోల్చి చాలామంది విశ్లేషకులు తమ అధ్యక్షతన జరుగుతున్న సభా కార్యకలాపాల మీద మన రాష్ట్ర శాసనసభలో జరుగుతున్న చర్చల విధానాన్ని హర్షించినందుకు మనందరి పక్షాన వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. సభను చాలా గౌరవంగా, హుందాగా నడుపుతున్న తమకు కూడా మా సభ్యులందరి పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. కొత్త రాష్ట్రం, కొత్త శాసనసభ కాబట్టి మంచిపేరు రావాలని అనుకున్నాం, భగవంతుని దయవల్ల ఆ దిశలోనే మన ప్రయాణం సాగుతున్నది.

**12.50 మ.** బిజెపి నాయకులు లక్ష్మణ్ గారు, ఎమ్ఐఎమ్ పార్టీ నుంచి అక్బరుద్దీన్ ఒవైసీ గారు, టిఆర్ఎస్ పార్టీ నుంచి మర్రి జనార్ధన్ రెడ్డి గారు, టిడిపి నుంచి ఆర్.కృష్ణయ్య గారు, సిపిఐ (యం) పార్టీ నుంచి సున్నం రాజయ్య గారు చర్చలో పాల్గొని వారి అమూల్యమైన సలహాలు ఇవ్వడం జరిగింది. మొదటగా నిన్న, మొన్న వచ్చిన కొన్ని డిమాండ్స్ను మరియు కొన్ని మంచి మాటలు చెప్పుకొని